


బుధవారం 13 మే 2026 పేజీలు : 8

## " శ్రమశక్తి" అవార్డు గ్రహీత జెట్టి శంకర్రావుకు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అభినందనలు



# కొనుగోళ్ల పై నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై వెంటనే చర్యలు

సీఎం రేవంత్ రెడ్డి అవసరమైతే అన్ని ప్రైవేట్ గోదాములను ప్రభుత్వ ఆధీ నంలోకి తీసుకోవాలి

కొనుగోలు కేంద్రాల్లోనే నాణ్యత పరిశీలన పూర్తి చేసి వెంటనే రశీదులు ఇవ్వాలి స్థానిక హమాలీలను 100 శాతం వినియోగించి ఎక్కడా కొరత రాకుండా చూడాలి

ఖాళీగా ఉన్న ట్రాక్టర్లు, డీసీ ఎం లు సహా అన్ని వాహనాలను రవాణాకు వినియోగించాలి ధాన్యం కొనుగోళ్లపై వచ్చే ప్ర తికూల వార్తలకు వెంటనే స్పందించాలి

మొక్కజొన్న, ధాన్యం కొనుగో ళ్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎం రేవంత్

**ఆదిలాబాద్ బ్యూరో, మే 12, (ప్రజా జ్యోతి)** ధాన్యం, మొక్కజొన్న పంట కొనుగోళ్లపై నిర్లక్ష్యం వహిస్తే తక్షణమే చర్యలు చేపడతా మని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత అధి కారులను హెచ్చ రించారు. మంగళవారం మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్ల పై సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వా కిటి శ్రీహరి, దానసరి అనసూ య సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్లతో వీ డియో కాన్ఫరెన్స్ ద్వారా సమీ క్ష నిర్వహిం చారు. ఈ వీడి యో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్ట ర్ రాజర్షిషా కలెక్టరే ట్ విసి హాల్ నుండి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా జిల్లా యంత్రాంగం స మన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. జిల్లాలో ఉన్న ప్రతి ప్రైవేట్ గోదామును అవసరమైతే ప్రభు త్వ ఆధీనంలోకి తీసుకోవా లని, అవసరమైన అన్ని చట్టా లను వినియోగించి



# ట్రిపుల్ విన్‌తో తెలంగాణ నర్సులకు జర్మనీ బాట



# వేసవి శిబిరాలతో విద్యార్థుల్లో నైపుణ్యాలు పెరుగుతాయి



# వేసవి శిబిరాలతో విద్యార్థుల్లో నైపుణ్యాలు పెరుగుతాయి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే 12 ,( ప్రజాజ్యోతి ).**వేసవి శిబిరాలతో విద్యార్థుల్లో నైపుణ్యాలు పెరుగుతాయని జిల్లా కలెక్టర్ కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మంగళవారం, పట్టణంలోని జుమ్మెరాత్ పేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వేసవి శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్, పిల్లలతో ముచ్చటించి వారి వివరాలు, జీవిత లక్ష్యాలు ఏంటో అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు సమ్మర్ క్యాంప్ కి రావాలని చెప్పారు. సమ్మర్ క్యాంపులో ఆటలు, పాటలు, యోగ, డ్యాన్స్, ఇతర అంశాల్లో శిక్షణ ఇస్తారని వివరించారు. పిల్లలంతా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. వేసవి శిబిరాలతో పిల్లల నైపుణ్యాల పెరుగుదలతో పాటు, వారిలో దాగి ఉన్న ప్రతిభ బయట పడుతుందన్నారు. ఉపాధ్యాయులు, శిక్షకులు, వేసవి శిబిరాలకు వచ్చే విద్యార్థులకు అన్ని విషయాలు చక్కగా నేర్పించాలని వివరించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.పదవ తరగతి పరీక్షల్లో అనుత్తీర్ణులైన విద్యార్థులకు ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాన్ని పరిశీలించారు. విద్యార్థులతో



మాట్లాడుతూ, అందరూ ఖచ్చితంగా ఉత్తీర్ణత సాధిస్తారని, అధైర్య పడవద్దని ప్రోత్సహించారు. ఆయా సబ్జెక్టులు శ్రద్ధగా చదువుకొని ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఎటువంటి సందేహాలు ఉన్న ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ, విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని అన్నారు. వారి భయాలు, సందేహాలు తొలగించి, వారిని ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈఓ భోజన్న, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## "శ్రమశక్తి" అవార్డు గ్రహీత జెట్టి శంకర్రావుకు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అభినందనలు

**ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన జెట్టి శంకర్రావు**



**మంచిర్యాల, 12 ,మే (ప్రజా జ్యోతి):**మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావును " శ్రమశక్తి" అవార్డు గ్రహీత జెట్టి శంకర్రావు మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆశీస్సులు అందుకున్నారు. నాలుగు దశాబ్దాలుగా ఐఎన్టీయూసీ యూనియన్ మరియు కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ యూనియన్, పార్టీ పరమైన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ పెద్దల అండదండలతో ముందుకు సాగుతున్నానని జెట్టి శంకర్రావు తెలిపారు. ముఖ్యంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సహాయ సహకారాలు, ప్రోత్సాహం, ఆశీర్వాదాలతో తెలంగాణ రాష్ట్ర విశిష్ట పురస్కారం "శ్రమశక్తి అవార్డు" అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ అవార్డు అందుకోవడంలో ఎమ్మెల్యే సహకారం ఎంతో దోహదపడిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం ఎన్నో సంవత్సరాలుగా అంకితభావంతో సేవలందిస్తున్న జెట్టి శంకర్రావుకు రాష్ట్ర స్థాయి "శ్రమశక్తి అవార్డు" లభించడం సంతోషకరమన్నారు. కార్మిక ఉద్యమాల్లో జెట్టి శంకర్రావు చేసిన సేవలు అభినందనీయమని ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా ఇదే సేవా స్ఫూర్తితో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక అభినందనలు, ఆశీస్సులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనుపాటి తిరుపతి రెడ్డి, జెట్టి మురారి రావు, ఎన్ తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## త్యాగానికి సహనానికి నిదర్శనం పరిచారకులు

**ఖానాపూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో ఘనంగా నర్సుల దినోత్సవం**



**ఖానాపూర్ మే 12( ప్రజా జ్యోతి )** ఓర్పు సహనం త్యాగం కలగలిపితేనే పరిచారిక వృత్తి అదే వైద్య రంగంలో అత్యంత కీలకమై వ్యాధి బారిన పడి మానసికంగా కుంగి పోయిన రోగిని కుటుంబ సభ్యుల కన్నా ఎక్కువ ప్రేమ అనురాగాలు అందించి ఆప్యాయతగా సమయానుకూలంగా మందులు వేసి రోగిని ఆరోగ్యపరంగా నిలిపే ఏకైక వైద్య రంగవృత్తిలో నర్సువృత్తి కీలకం. వాళ్ల త్యాగాలను సేవలను కొనియాడెందుకే నర్సుల దినోత్సవం ప్రతి ఏటా ప్రపంచంలో మొదలై దేశవ్యాప్తంగా జరుపుకుంటున్న సందర్భంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ సిహెచ్ సి ప్రభుత్వాసుపత్రిలో మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు వ్యాధి నయమవ్వాలంటే మాత్రలతో పాటు రోగి మానసిక కోల్పోవడానికి ఆప్యాయత కూడిన పలకరింపు తో పాటు నొప్పిని మరిపించే నేర్పు రోగిని నవ్వించే ఓర్పు అలసట లేని సేవ దృక్పదమే నర్సు ఉద్యోగం అని పలువురు కొనియాడారు రోజుకు వందల వేలాదిమంది ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స కోసం చికిత్సల కోసం ఆపరేషన్లు చేసుకొని ఆసుపత్రిలో జాయిన్ కావడంతో వారికి డాక్టర్ల నైపుణ్య వైద్యం ఎంత అవసరమో వారిని సమయాన్నూలంగా చూసుకొని సేవలందించి వారి కుటుంబ సభ్యులను ఓదార్పుతో నెలకొల్పే నర్స్ సేవలు మరువలేనివి జీవితంలో మర్చిపోలేని సంఘటనలుగా ప్రతి మానవాళిలో నిలుస్తుంది ఈ మేరకు ఖానాపూర్ ఆస్పత్రిలోనర్సుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ వైద్య ఉద్యోగుల రాష్ట్ర డిప్యూటీ కార్యదర్శి కుమారం శ్రీనివాసాచారి గ్రేడ్ వన్ నర్సింగ్ సూపరిడెంట్ ఆరోగ్య మేరీ సంగీత గ్రేడ్ 2నర్సింగ్ ఆఫీసర్ సీనియర్ నర్సింగ్ ఆఫీసర్స్ సరూప దేవయాని కిరణ్ మయి హబీబా తో పాటు మమత షహీనా తదితరులు పాల్గొని పలువురు నర్సుల సేవలను కొనియాడారు.

## ,వాగ్దారిలో ముమ్మరంగా తట్టు సర్వే



**నేరడిగొండ, మే 12 (ప్రజాజ్యోతి ):**మండల పరిధిలోని తర్నం–కె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల వాగ్దారి గ్రామంలో మంగళవారం అనుమానిత మీజిల్స్ – రూబెల్లా (తట్టు – చెట్టా) వ్యాధిపై ముమ్మరంగా సర్వే నిర్వహించారు. గ్రామానికి చెందిన అర్క మణికాంత్ (తండ్రి: రవీందర్, వయస్సు: 7 ఏళ్లు) అనే బాలుడు తట్టు లక్షణాలతో ఈ నెల 11న ఆదిలాబాద్‌లోని రిమ్స్ ఆసుపత్రిలో చేరడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ నేపథ్యంలో గ్రామంలో ఇంటింటి సర్వే చేపట్టి ఇతర పిల్లల ఆరోగ్య పరిస్థితులను సమీక్షించారు. ఎవరికైనా జ్వరం, ఒంటిపై దద్దుర్లు వంటి లక్షణాలు ఉంటే వెంటనే ఆరోగ్య కార్యకర్తలకు సమాచారం అందించాలని కోరారు.

**సర్వేలో పాల్గొన్న వారు:**

ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ( హెచ్ ఈ ఓ) పవార్ రవీందర్, హెల్త్ సూపర్వైజర్ స్వర్ణలత, ఏఎన్ఎం మందుల శ్యామల, గంగామణి , ఆశా కార్యకర్తలు , ఉయిక వనిత, అంగన్వాడీ కార్యకర్త జాదవ్ కవిత తదితరులు పాల్గొన్నారు.

## 11వ డివిజన్‌లో అభయ ఆంజనేయస్వామి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ



**మంచిర్యాల, 12, మే (ప్రజా జ్యోతి):**మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 11వ డివిజన్ పరిధిలోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయం మరియు అభయ ఆంజనేయస్వామి ఆలయంలో అభయ ఆంజనేయస్వామి జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నగర సంకీర్తనతో కార్యక్రమాలు ప్రారంభమై, అనంతరం స్వామివారికి ప్రత్యేక అభిషేకం, హోమ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా 11వ డివిజన్ కార్పొరేటర్ సుధమల్ల హరికృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావనతో ఉండాలని, అభయ ఆంజనేయస్వామి కృప డివిజన్ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అలాగే ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన హనుమాన్ మాలధారణ స్వాములు, వారి కుటుంబాలపై స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలధారణ స్వాములు బుర్ర శ్రీనివాస్, అవునూరి భాస్కర్, కొమురయ్య, సత్యం, రుద్ర కిషన్ రావు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కొనుగోళ్ల పై నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై వెంటనే చర్యలు

**సీఎం రేవంత్ రెడ్డి అవసరమైతే అన్ని ప్రైవేట్ గోదాములను ప్రభుత్వ ఆధీ నంలోకి తీసుకోవాలి**

**కొనుగోలు కేంద్రాల్లోనే నాణ్యత పరిశీలన పూర్తి చేసి వెంటనే రశీదులు ఇవ్వాలి స్థానిక హమాలీలను 100 శాతం వినియోగించి ఎక్కడా కొరత రాకుండా చూడాలి**

**ఖాళీగా ఉన్న ట్రాక్టర్లు, డీసీ ఎం లు సహా అన్ని వాహనాలను రవాణాకు వినియోగించాలి ధాన్యం కొనుగోళ్లపై వచ్చే ప్ర తికూల వార్తలకు వెంటనే స్పందించాలి**

**మొక్కజొన్న, ధాన్యం కొనుగో ళ్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎం రేవంత్**

నిల్వ స దుపా యాలను పెంచాలని సూచించారు. కమ్యూనిటీ హాళ్లు, రైతు బజార్ల ను తాత్కాలిక షెడ్లుగా వినియోగిం చాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీలు, ఉన్నత స్థాయి పో లీసు అధికారులు కొనుగోలు ప్రక్రియ లో చురుకుగా పాల్గొ నాలని, అవసరమైన వాహ నాల ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. జి ల్లాలో స్థానిక హమాలీల ను 100 శాతం వినియోగించు కునేలా కార్యాచరణ రూపొం దిం చాలని, ఎక్కడా హమాలీల కొరత రాకుండా చర్యలు తీ సుకోవాలని సూచించారు. హ మాలీలు అధిక మొత్తంలో డ బ్బు డిమాండ్ చేస్తే వారి లైసె న్సులను రద్దు చేయాలని, అవసరమైన పోలీసు సహకా రం తీసుకోవాలని స్పష్టం చేశారు. కొన్ని చోట్ల ధాన్యం రైస్ మిల్లులకు చేరిన తర్వాత రై తులకు రశీదులు ఇస్తుండటం వల్ల కోతలు జరుగుతున్నాయని, ఇది ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకూడదని సీఎం స్పష్టం చేశారు.కొనుగోలు కేంద్రాల్లోనే నాణ్యత పరిశీలన అనంతరం రైతులకు వెంటనే రశీదులు ఇవ్వాలని, రైస్ మిల్లుల వద్ద ఎలాంటి కోతలు ఉండకూడ దని ఆదేశించారు. పంట రవా ణా కోసం ఖాళీగా ఉన్న అన్ని వాహనాలు, ట్రాక్టర్లు, డీసీఎం లను పూర్తి స్థాయిలో వినియో గించాలని అధికారులను ఆదే శించారు. కొను గోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు సిద్ధం గా ఉంచాలని, తడిసి న ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రతి రైస్ మిల్లుకు కొనుగో ళ్ల పర్యవేక్షణ కోసం సమర్థవం తమైన అధికారిని నియమిం చాలని, ఆయా అధికారులు ప్రతి రోజూ నివేదికలు పంపిం చాలని సీఎం ఆదేశించారు. కొ నుగోళ్ల వ్యవహా రంపై జిల్లా కలెక్టర్లు పూర్తి బాధ్యత తీసు కోవాలని స్పష్టం చేశారు. కొ నుగోళ్ల అంశాన్ని తేలికగా తీ సుకునే అధికారులపై వెంటనే చర్యలు తీసుకుంటామని హె చ్చరించారు. ప్రతిరోజూ వివిధ సమస్యలపై రైతులు రోడ్డెక్కు తున్న పరిస్థితి రావద్దని, రవా ణా కోసం నిబంధనల ప్రకారం వాహనాలు ఇవ్వని ట్రాన్స్‌పో ర్ట్ కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదే శించారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి పత్రికల్లో వచ్చే ప్రతికూల వార్తలను జిల్లా క లెక్టర్లు వెంటనే స్పందించి పరి ష్కరించాలని ఆదేశించారు. రిజాయిండర్లు క్రమం తప్పకుం డా మీడియాకు పంపించాలని సూచించారు. తప్పుడు వార్త లను ఎదుర్కోవడంలో కొంత మంది అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అసం తృప్తి వ్యక్తం చేశారు. ప్రతికూ ల వార్తలపై వెంటనే స్పందిం చాలని, ప్రతి రోజు టెలీకాన్ఫ రెన్స్ నిర్వహించి కొనుగోళ్ల పు రోగతిని సమీక్షించాలని ఆదే శించారు. పౌర సరఫరాల శా ఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రె డ్డి మాట్లాడుతూ, ఈ యాసం గి సీజన్‌లో తెలంగాణ ప్రభు త్వం రికార్డు స్థాయిలో 90 ల క్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొ నుగోలు లక్ష్యంగా నిర్ణయించిం దని తెలిపారు. కేంద్ర ప్రభు త్వం కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యాన్ని మాత్రమే ని ర్దేశించిందని, ఇప్పటివరకు రా ష్ట్రవ్యాప్తంగా 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 25 లక్షల 78 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం కొనుగో లు కేం ద్రాల వద్ద 11 లక్షల 52 వేల టన్నుల ధాన్యం పెండింగ్ లో ఉంద న్నారు. రైతులకు క నీస మద్దతు ధర చెల్లింపుల కోసం ఇప్పటి వరకు రూ. 3,87 3 కోట్లను బ్యాంకుల ద్వారా వి డుదల చేసినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 18 కోట్ల 68 లక్షల గన్నీ సంచులను అం దుబాటులో ఉంచామని, ఎ టువంటి కొరత లేదని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్లు హమా లీలు, రవాణా సమస్యలపై ప్ర త్యేక దృష్టి పెట్టాలని మంత్రి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే ఫీడ్‌బ్యాక్ అందేలా వ్యవస్థ ఉండాలని సూచించా రు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్నీ సంచులు, హమాలీలు, రవాణా వాహనాల కొరత లే కుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు చెల్లింపులు వేగంగా జరిగేలా ట్యాబ్ ఎంట్రీలు వెం టనే పూర్తి చేయాలని సూచిం చారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, యాసంగి సీజన్‌లో భారీగా మొక్క జొన్న దిగుబడి వచ్చిందని, రైతులు ఇబ్బందులు పడ కుండా కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం, మొక్కజొన్న తెలంగాణ లోకి రాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. అవస రమైన బందోబస్తు, విజిలెన్స్ ఏర్పా టు చేయాలని సూచించారు. వర్షాల సూచనలపై ఎప్పటిక ప్పుడు సమీక్ష నిర్వహిస్తూ కొ నుగోళ్ల వేగాన్ని పెంచాలని అ ధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో పెద్ద ఎత్తున మొక్కజొన్న కొనుగోళ్లు జరు గుతున్నాయని, రాబోయే ఒక నెల అత్యంత కీలకమని, రైతులకు ఎలాంటి నష్టం కలగ కుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. యాసంగి సీజ న్‌లో రాష్ట్రవ్యాప్తంగా 16 లక్ష ల ఎకరాల్లో మొక్కజొన్న సా గు జరిగి, ఎకరానికి సగటున 25 క్వింటాళ్ల దిగుబడి వచ్చిం దన్నారు. మొక్కజొన్న కొనుగో ళ్ల కోసం రాష్ట్ర మంత్రివర్గం రూ. 4,178 కోట్లను ఆమోదిం చిందని తెలిపారు. ఇప్పటి వ రకు ప్రభుత్వం ద్వారా 8 లక్ష ల మెట్రిక్ టన్నుల మొక్కజొ న్న కొనుగోలు జరగగా, ప్రభు త్వం కొనుగోళ్లు ప్రారంభించిన తర్వాత ప్రైవేట్ వ్యాపారులు అధిక ధరలకు మరో 6 లక్షల టన్నులు కొనుగోలు చేసినట్లు తెలిపారు. మొత్తం 14 లక్షల 90 వేల మెట్రిక్ టన్నుల నిల్వ అవసరం ఉండగా ఇప్పటికే 10 లక్షల టన్నుల నిల్వ సా మర్థ్యాన్ని సిద్ధం చేసినట్లు చె ప్పారు. అవసరమైన గన్నీ సం చులు అందుబాటులో ఉం చామని, అంతర్జా తీయ పరి స్థితుల కారణంగా సరఫరాలో కొంత అంతరాయం ఉన్నప్ప టికీ ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నామని తెలిపా రు. రైతులు స్వయంగా గన్నీ సంచులు తీసుకువస్తే డీబీటీ ద్వారా చెల్లింపులు చేస్తున్నా మని పేర్కొన్నారు. హమాలీలు, గన్నీ సంచులు, నిల్వ సామర్థ్యం అంశాలపై కలెక్టర్ల తో నిరంతర సమన్వయం కొ నసాగుతోందని తెలిపారు. హ మాలీ చార్జీలను ఒక్కో సంచికి రూ. 8.50కు పెంచినట్లు చె ప్పారు. అవసరమైన రవాణా వాహనాలను సైతం సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు.ఈ స మావేశంలో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్.చిత్రు, జిల్లా వ్యవ సాయ అధికారి శ్రీధర్, డీఆ ర్‌డీఓ రవీందర్, జిల్లా మార్కె టింగ్ అధికారి గజానంద్, జి ల్లా మేనేజర్ పౌర సరఫరాల సంస్థ సుధారాణి, మార్క్ ఫె డ్, పౌర సరఫరాల, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## జిల్లాలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**కాగజ్నగర్ జంబుగా గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల తో కలిసి సందర్శించి ప్రక్రియ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కె. హరిత:**





**మే 12, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:**

జిల్లాలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. మంగళవారం జిల్లాలోని కాగజ్ నగర్ మండలం జంబుగా గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసి సందర్శించి ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కే హరిత మాట్లాడుతూ.. వ్యాసంగి వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. అవసరమైన గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని, తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. సంబంధిత రైస్ మిల్లర్లు జాప్యం లేకుండా దాన్యం దిగుమతి చేసుకోవాలని తెలిపారు. అకాల వర్షాల నేపథ్యంలో రైతులు ధాన్యం కుప్పలను టార్పాలిన్ కవర్లను జాగ్రత్తగా గాలికి ఎగిరిపోకుండా కప్పి ఉంచాలని, ఎండ తీవ్రత దృష్ట్యా రైతులు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ధాన్యం తరలించేందుకు వాహనాల కొరత లేకుండా స్థానిక వాహనాలను వినియోగించుకోవాలని, ఇతర ప్రాంతాల హమాలీలపై ఆధారపడకుండా స్థానికంగా ఉన్న హమాలీలను వినియోగించుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను అధికారులు సమన్వయంతో వ్యవహరించి ప్రశాంతంగా సాగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

అనంతరం కాగజ్ నగర్ పట్టణంలోని 6వ వార్డులో ఇండ్ల గణన సర్వేను సబ్ కలెక్టర్ తో కలిసి పరిశీలించారు. జనగణన 2027 లో భాగంగా చేపట్టిన ఇండ్ల గణన ప్రక్రియను ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు సమన్వయంతో వ్యవహరించి తమకు కేటాయించిన బ్లాక్ పరిధిలో ఇంటింటికి వెళ్లి పొరపాట్లకు తావు లేకుండా వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని, గణన ప్రక్రియలో పొందుపరిచిన 33 ప్రశ్నలకు సంబంధించి ఇండ్ల యజమానుల నుండి వివరాలు సేకరించి ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు జన గణన ఆధారపడి జరుగుతుందని తెలిపారు. జూన్ 9వ తేదీ వరకు కొనసాగనున్న ఇండ్ల గణన ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు.

## రాజురా భూ నిర్వాసితులకు చెక్కులు అందజేసిన - ఎమ్మెల్యే



**నేరడిగొండ, మే 12( ప్రజా జ్యోతి,):**నేరడిగొండ మండలంలోని రాజురా గ్రామానికి చెందిన భూ నిర్వాసితులకు ప్రభుత్వం నుండి మంజూరైన నష్టపరిహారాన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మంగళవారం పంపిణీ చేశారు. మొత్తం 9 మంది బాధితులకు సంబంధించి రూ. 19,78,116/-విలువ గల చెక్కులను ఆయన స్వయంగా అందజేశారు.

**లబ్ధిదారుల వివరాలు:**

పరిహారం పొందిన వారిలో హాంజ బాయి చౌహన్ (రూ. 1,99,972), కనిరామ్ (రూ. 1,61,268), జాదవ్ ప్రేమ్సింగ్ (రూ. 1,09,662), రాథోడ్ జైత్రం (రూ. 2,58,029), రాథోడ్ దూద్రాం (రూ. 2,97,705), రాథోడ్ కలబాయి (రూ. 1,83,8 45), జాదవ్ లక్ష్మీ బాయి (రూ. 2,70,930), జాదవ్ నారాయణ (రూ. 2,29,000) మరియు రాథోడ్ దూద్రాం (రూ. 2,67,705 ) ఉన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుం దని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సజన్, నాయకులు ప్రతాప్ మరియు ఇతర ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏబీ స్విచ్‌లతో విద్యుత్ అంతరాయాలకు అడ్డుకట్ట

వినియోగదారులకు నిరంతరాయ విద్యుత్: ఎస్‌ఈ ఉత్తమ్ జాడే



**ఆసిఫాబాద్, మే 12: ప్రజా జ్యోతి** విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించేందుకు ఆసిఫాబాద్ సర్కిల్‌లో విద్యుత్ వ్యవస్థ బలోపేత పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని సూపరింటెండింగ్ ఇంజనీర్ ఉత్తమ్ జాడే తెలిపారు.సర్కిల్ పరిధిలోని గ్రామాల్లో సింగిల్ ఫేజ్ ఏబీ స్విచ్‌లు ఏర్పాటు చేశామని, దీంతో ఎక్కడైనా అంతరాయం ఏర్పడితే లైన్ మొత్తం నిలపకుండా కేవలం సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్ వద్దే సరఫరా నిలిపివేస్తామని వివరించారు. త్రిఫేజ్ లైన్లలోనూ ఏబీ స్విచ్‌లు ఏర్పాటు చేశామన్నారు. దీనివల్ల అంతరాయం ఒకే పరిధికి పరిమితమవుతుందని, గ్రామాలతో పాటు పట్టణ ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయాలు గణనీయంగా తగ్గాయని పేర్కొన్నారు. సాంకేతిక లోపాలు, చెట్ల కొమ్మలు, వర్షాలు, గాలులతో ఏర్పడే అంతరాయాలను తక్షణమే గుర్తించి, సమస్య ఉన్న ప్రాంతానికే సరఫరా నిలిపి మిగతా చోట్ల నిరాటంకంగా విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. ట్రిప్పింగ్ సమస్యలు తగ్గి విద్యుత్ నాణ్యత మెరుగుపడిందని, సిబ్బంది భద్రత కూడా పెరిగిందని వివరించారు.విద్యుత్ సమస్యలపై వినియోగదారులు టోల్ ఫ్రీ నంబర్ 1912 లో సంప్రదించాలని ఎస్‌ఈ కోరారు

# రాజకీయ సమీకరణలు మారుతున్న వేళ

**మళ్లీ యాక్టివ్‌గా మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే గడ్డం అరవింద్ రెడ్డి...........!!!**

**తండ్రి రాజకీయ వారసత్వం నుంచి ఉద్యమ నాయకత్వం వరకు..**

**మళ్లీ ప్రజల్లోకి మాజీ ఎమ్మెల్యే**

**మంచిర్యాల, 12, మే (ప్రజా జ్యోతి):** మంచిర్యాల రాజకీయాల్లో ఒకప్పుడు క్రియాశీల పాత్ర పోషించిన మాజీ ఎమ్మెల్యే గడ్డం అరవింద్ రెడ్డి మళ్లీ రాజకీయంగా యాక్టివ్ అవుతున్నారనే సంకేతాలు జిల్లా రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. చాలా కాలం తర్వాత మంచిర్యాల పట్టణంలోని తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశం ద్వారా ఆయన మళ్లీ ప్రజల ముందుకు రావడం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన మాజీ ఎంపీ గడ్డం నరసింహారెడ్డి రాజకీయ వారసుడిగా అరవింద్ రెడ్డి ప్రజా జీవితంలోకి అడుగుపెట్టారు. తండ్రి రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తూ యువ నాయకుడిగా ఎదిగిన ఆయన, తెలంగాణ ఉద్యమ కాలంలో కూడా చురుకైన పాత్ర పోషించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిర్వహించిన పలు ఉద్యమ కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. 2009లో కొత్తగా ఏర్పడిన మంచిర్యాల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన గడ్డం అరవింద్ రెడ్డి తొలిసారి గా ఎమ్మెల్యేగా విజయం సాధించారు. అనంతరం తెలంగాణ ఉద్యమ సమయంలో జరిగిన 2010 ఉప ఎన్నికల్లో కూడా తిరిగి గెలిచి తన రాజకీయ బలాన్ని చాటుకున్నారు. 2009 నుంచి 2014 వరకు ఎమ్మెల్యేగా పనిచేసిన ఆయన మంచిర్యాల రాజకీ యాల్లో తనదైన ముద్ర వేశారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న సమయంలో గడ్డం అరవింద్ రెడ్డి ఉద్యమ నాయకుడిగా ముందుండి పోరాటాల్లో పాల్గొన్నారు. ముఖ్యంగా మంచిర్యాల జిల్లాలోని బొగ్గు గని కార్మికుల ప్రాంతమైన శ్రీరాంపూర్ ఏరియాలో నిర్వహించిన భారీ రాస్తారోకోలు, ధర్నాలు, నిరాహార దీక్షలు, ఉద్యమ సభల్లో ఆయన చురుకుగా పాల్గొన్నారు. ఉద్యమ కార్యక్రమాలకు రాజకీయంగా మాత్రమే కాకుండా ఆర్థికం గా కూడా సహాయ సహకారాలు అందించారని అప్పటి ఉద్యమకా రులు గుర్తు చేసుకుంటున్నారు. తెలంగాణ ఉద్యమం సమయంలో సింగరేణి కార్మికులతో కలిసి అడుగులు వేసిన నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు వచ్చింది. కార్మిక కుటుంబాలతో మమేకమై ఉద్యమానికి బలంగా నిలిచిన ఆయనను ఇప్పటికీ ఈ ప్రాంతంలోని సింగరేణి కార్మికులు అభిమానంతో గుర్తుచేసుకుంటు న్నారు. ముఖ్యంగా శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి ప్రాంతాల్లో ఆయనకు ప్రత్యేక రాజకీయ అనుబంధం కొనసాగుతోందని స్థానిక నాయకులు చెబుతున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా, యువతతో సన్నిహిత సంబంధాలు కొనసాగించిన నేతగా అప్పట్లో ఆయనకు మంచి ఆదరణ లభించింది. ఉద్యమ రాజకీయాలతో పాటు స్థానిక సమస్యలపై కూడా స్పందించే నాయకుడిగా గుర్తింపు పొందారు. అయితే మారుతున్న రాజకీయ సమీకరణాలు, పార్టీ పరిస్థితుల కారణంగా కొంతకాలంగా ఆయన రాజకీయంగా స్తబ్దుగా కనిపించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేయాలని ఆసక్తి చూపి




నట్లు ప్రచారం జరిగినా, స్థానిక రాజకీయ పరిణామాల నేపథ్యంలో అది సాధ్యపడలేదు. అదే సమయంలో బీఆర్ఎస్ నుంచి కూడా టికెట్ ఆశించినప్పటికీ చివరికి అవకాశం దక్కలేదు. ఎన్నికల అనంతరం కొంతకాలం రాజకీయ కార్యక్రమాలకు దూరంగా ఉన్న ఆయన ఇప్పుడు తిరిగి ప్రజల్లోకి రావడం రాజకీయంగా ఆసక్తి రేకెత్తిస్తోంది. ఇటీవల నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో రాష్ట్ర రాజకీయాలు, బీఆర్ఎస్ పరిస్థితి, ఎమ్మెల్సీ కవిత రాజకీయ కార్యక్రమాలు వంటి అంశాలపై స్పందించడం ఆయన మళ్లీ క్రియాశీల రాజకీయాల్లోకి అడుగుపెడుతు న్నారనే సంకేతాలుగా భావిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత ఏర్పాటు చేయనున్న కొత్త పార్టీపై కూడా అరవింద్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కవిత కొత్త పార్టీ అట్టర్ ఫ్లాప్ అవుతుందని, త్వరలోనే దుకాణం బంద్ అవుతుందని వ్యాఖ్యానించారు. లిక్కర్ కేసులో కవిత జైలులో ఉన్న సమయంలో ఆమెకు అండగా నిలిచింది కేసీఆర్ కుటుంబమేనని, అలాంటి కుటుంబంపై విమర్శలు చేయడం సరైంది కాదన్నారు. కేసీఆర్‌కు క్షమాపణ చెప్పి మళ్లీ కుటుంబంతో కలవాలని సూచించారు. తెలంగాణ సమాజంలో ఆడబిడ్డలకు అత్యంత గౌరవం ఉంటుందని, కానీ కవిత ప్రవర్తన ఆ విలువలకు విరుద్ధంగా ఉందన్నారు. కొందరు రాజకీయ నాయకులు వెనుక ఉండి ఆమెను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌కుమార్‌లపై ఇష్టానుసారంగా మాట్లాడటం తగదని వ్యాఖ్యానించారు. జిల్లాలో మారుతున్న రాజకీయ పరిస్థితులు, బీఆర్ఎస్‌లో నెలకొన్న అంతర్గత మార్పులు, భవిష్యత్ రాజకీయ సమీకరణాల నేపథ్యంలో గడ్డం అరవింద్ రెడ్డి మళ్లీ కీలక పాత్ర పోషించే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ఆయన బీఆర్ఎస్‌లోనే కొనసాగు తారా..? లేక భవిష్యత్‌లో కొత్త రాజకీయ నిర్ణయాలు తీసుకుంటారా..? అనే అంశంపై కూడా జిల్లా రాజకీయ వర్గాల్లో చర్చ కొనసాగుతోంది. ఏదేమైనా,రాజకీయ వారసత్వం నుంచి ఉద్యమ నాయకత్వం వరకు తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న గడ్డం అరవింద్ రెడ్డి తిరిగి యాక్టివ్ రాజకీయాల్లో కనిపించడం మాత్రం మంచిర్యాల రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది.

## విద్యుత్ షాక్‌తో గేదె మృతి

**జైపూర్ మే 12 ప్రజా జ్యోతి** జైపూర్ మండలంలోని వేలాల గ్రామంలో సోమవారం వీచిన ఈదురుగాలులకు విద్యుత్ తీగలు తెగి కిందపడటంతో ఓ గేదె మృతి చెందింది.గ్రామానికి చెందిన రైతు గోదరి తిరుపతి తన గేదె తో వెళ్తుండగా రోడ్డు పై పడిన విద్యుత్ తీగ తగిలి విద్యుత్ షాక్‌కు గురైంది.దీంతో గేదె అక్కడికక్కడే మృతి చెందింది.మృతి చెందిన గేదె విలువ సుమారు రూ.40 వేల వరకు ఉంటుందని రైతు తెలిపారు.ఘటనతో రైతు కుటుంబం ఆవేదన వ్యక్తం చేసింది.సమాచారం అందుకున్న స్థానికులు విద్యుత్ శాఖ



అధికారులకు సమాచారం ఇచ్చారు.

## నర్సుల సేవలు సమాజానికి ఆదర్శము వక్తలు

**అంతర్జాతీయ నర్సెస్ డే వేడుకలు ఘనంగా నిర్వహణ**

**డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ పార్టీ డాక్టర్స్ సెల్, మెడికల్ అండ్ హెల్త్ వింగ్ ఆధ్వర్యంలో కార్యక్రమం**





**మంచిర్యాల, 12, మే (ప్రజాజ్యోతి ప్రతినిధి ):** మంచిర్యాల జిల్లా డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ పార్టీ డాక్టర్స్ సెల్, మెడికల్ అండ్ హెల్త్ వింగ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ నర్సెస్ డే వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య- మహేష్, మంచిర్యాల కార్పొరేషన్ అధ్యక్షులు, 14వ డివిజన్ కార్పొరేటర్ తూముల నరేష్, 52వ డివిజన్ కార్పొరేటర్ స్రవంతి కిషోర్, మహిళా అధ్యక్షులు, కార్పొరేటర్ పెంట రజిత, జీజీహెచ్ నర్సింగ్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఇన్నమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సులను శాలువాలతో సత్కరించి వారి సేవలను కొనియాడారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ, ఆరోగ్య రంగంలో నర్సుల సేవలు అమూల్యమైనవని తెలిపారు. రోగులకు వైద్య సేవలు అందించే క్రమంలో వైద్యులతో సమానంగా నర్సులు కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. ఆసుపత్రుల్లో రోగులకు ధైర్యం చెప్పడం నుంచి మందులు అందించడం, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడడం వరకు నర్సుల పాత్ర ఎంతో గొప్పదని కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏడాది మే 12 న అంతర్జాతీయ నర్సెస్ డేను నిర్వహిస్తారని, ఆధునిక నర్సింగ్ వ్యవస్థకు పునాది వేసిన ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతిని పురస్కరించుకొని ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలిపారు. కరోనా మహమ్మారి సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు సేవలందించిన నర్సుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని అన్నారు. సమాజ ఆరోగ్య పరిరక్షణలో నర్సుల పాత్ర అత్యంత కీలకమని, వారి సేవలు మానవత్వానికి నిదర్శనమని కొనియాడారు. డాక్టర్స్ సెల్, మెడికల్ అండ్ హెల్త్ విభాగం జిల్లా చైర్మన్ డాక్టర్ చందన సుధాకర్ మాట్లాడుతూ, ప్రజా సేవ కోసం తమ ప్రాణాలను సైతం పక్కన పెట్టి రోగులకు నిరంతర సేవలు అందిస్తున్న నర్సులను సత్కరించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. నర్సింగ్ వృత్తి సేవాభావానికి ప్రతీక అని అన్నారు. కార్యక్రమానికి భారీ ఎత్తున మెడికల్ కమిటీ సభ్యులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అన్నమల తిరుపతి, కొట్రంగి తిరుమల, అమీనా బేగం, రమణ గడ్డి బర్సంగండి, గుంపుల వెణు, ఆవుల శేఖర్, నీలిమ, పద్మ, లక్ష్మి ప్రసన్న, అంజలి, కొమ్మురం సుజాత, రమాదేవి దగ్గం, రాపెల్లి వైశాలి, దేవమణి, సునంద తదితరులు కూడా పాల్గొన్నారు.

# ట్రిపుల్ విన్‌తో తెలంగాణ నర్సులకు జర్మనీ బాట

**జర్మన్ భాష నేర్చుకుంటే ప్రపంచ స్థాయి అవకాశాలు**

**ట్రిపుల్ విన్ ప్రోగ్రామ్‌ను విజయవంతం చేయాలి**

**మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి**



**మంచిర్యాల, 12, మే (ప్రజాజ్యోతి):** తెలంగాణ యువ నర్సులకు జర్మనీలో ఉపాధి అవకాశాల కల్పన లక్ష్యంగా టామ్‌కామ్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న "ట్రిపుల్ విన్ ప్రోగ్రామ్"ను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు. టూరిజం ప్లాజాలో మంగళవారం ట్రిపుల్ విన్ ప్రోగ్రామ్‌లో శిక్షణ పొందుతున్న నర్సులతో మంత్రి ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జర్మనీలో ఉద్యోగం సాధించడం గొప్ప అవకాశమే కాకుండా ఒక సవాల్ కూడా అని పేర్కొన్నారు. కొత్త భాష, కొత్త సంస్కృతి, కొత్త పని విధానాలకు అలవాటు పడాల్సి ఉంటుందని, కానీ కష్టపడి నేర్చుకుంటే ప్రపంచ స్థాయి అవకాశాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. "నర్సులు రోగులకు ఇచ్చే ధైర్యం, నమ్మకం తోనే సగం వ్యాధి తగ్గిపోతుంది. సమాజంలో నర్సింగ్ వృత్తికి ఎంతో గౌరవం ఉంది" అని మంత్రి అన్నారు. అంతర్జాతీయ నర్సింగ్ డే సందర్భంగా నర్సులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి సేవలను కొనియాడారు. జర్మన్ భాషపై ప్రత్యేక పట్టు సాధించాలని సూచించిన మంత్రి.. రోగులతో సమర్థవంతమైన కమ్యూనికేషన్ కోసం భాషా నైపుణ్యం కీలకమని చెప్పారు. ప్రస్తుతం ఆన్‌లైన్ ద్వారా కూడా విదేశీ భాషలను సులభంగా నేర్చుకునే అవకాశాలు ఉన్నాయని వివరించారు. తన వ్యాపార జీవితంలోని అనుభవాలను పంచుకున్న మంత్రి.. "కేవలం ఐదు లక్షల రూపాయలతో వ్యాపారం ప్రారంభించాను. మద్రాస్‌లో బ్యాంక్ లోన్ కోసం వెళ్లినప్పుడు భాష తెలియక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాను. అప్పుడే భాష ప్రాధాన్యత అర్థమైంది" అని గుర్తు చేసుకున్నారు. ఆధునిక టెక్నాలజీ, సోషల్ మీడియా, కమ్యూనికేషన్ నైపుణ్యాలను సమర్థంగా వినియోగించుకుంటే యువత ప్రపంచ స్థాయిలో రాణించగలరని అన్నారు. ప్రతిరోజూ కనీసం గంట సమయం కేటాయించి జర్మన్ భాషను అభ్యసించాలని, జర్మన్ పుస్తకాలు చదివే స్థాయికి ఎదగాలని నర్సులకు సూచించారు. " టామ్‌కామ్" కార్యక్రమాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించిందని వెల్లడించిన మంత్రి.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి రాష్ట్రంలో మరిన్ని నర్సింగ్ కళాశాలలు, సీట్ల పెంపుపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. లేబర్, ఎంప్లాయ్మెంట్ అండ్ ట్రైనింగ్ కమిషనర్ హరిచందన మాట్లాడుతూ.. కొత్త భాష నేర్చుకోవడం మొదట కష్టంగా అనిపించినా క్రమంగా అలవాటు అవుతుందని తెలిపారు. "హిందీ సినిమాలు చూస్తూ నేను కూడా భాష నేర్చుకున్నాను. మీరు కూడా కమిట్‌మెంట్‌తో జర్మన్ భాష నేర్చుకోవాలి" అని సూచించారు. ప్రభుత్వం విదేశీ ఉద్యోగ అవకాశాల కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటోందని పేర్కొంటూ.. టామ్‌కామ్ ద్వారా ఉచితంగా జర్మన్ భాష శిక్షణ అందిస్తున్నారని తెలిపారు. స్నేహితులంతా కలిసి జర్మన్‌లో మాట్లాడే ప్రయత్నం చేయాలని, ఆ భాషలోనే ఆలోచించడం ప్రారంభించాలని సూచించారు. టామ్‌కామ్ డైరెక్టర్ కాంతి వేస్లీ మాట్లాడుతూ.. జర్మనీ ఫెడరల్ ఎంప్లాయ్‌మెంట్ ఏజెన్సీతో టామ్‌కామ్ ఒప్పందం కుదుర్చుకుందని తెలిపారు. ఇప్పటివరకు 46 మంది నర్సులు జర్మన్ భాష శిక్షణ పూర్తి చేసుకోగా, వారిలో 15 మందికి ఆఫర్ లెటర్లు వచ్చినట్లు చెప్పారు. ఇప్పటికే 7 మంది జర్మనీలో ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా జర్మనీలో విధులు నిర్వహిస్తున్న నర్సులతో మంత్రి ఆన్‌లైన్‌లో మాట్లాడి వారి అనుభవాలను తెలుసుకున్నారు. విదేశాల్లో పని చేస్తున్న నర్సులు ఎదుర్కొంటున్న సమస్యలు, అవసరాలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**: సీఎం రేవంత్ రెడ్డి**

**కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు వద్దు: సీఎం ఆదేశం**



**ఆ సిఫాబాద్: మే 12 ప్రజా జ్యోతి** రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్షించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని, కొనుగోలు వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొని 48 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ చేయాలన్నారు. అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా టార్పాలిన్లు, ఇతర ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం కలెక్టర్ హరిత జిల్లా అధికారులతో సమీక్షించారు. జిల్లాలో 40 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, 9 కేంద్రాల్లో కొనుగోళ్లు జరుగుతున్నాయని తెలిపారు. మొక్కజొన్న కొనుగోలుకు 3 కేంద్రాలు ఏర్పాటు చేసి 900 క్వింటాళ్లు కొన్నామన్నారు.దహెగాం, లగ్గాం, చంద్రపెల్లి, సిర్పూర్-టి తదితర కేంద్రాలకు ఎక్కువ ధాన్యం వస్తుందని, హమాలీలు, తూకం యంత్రాలు పెంచుతున్నామని చెప్పారు. గోనె సంచులు, గోదాములు, వాహనాల కొరత లేదని, స్థానికంగా ఉన్నవి వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి కేంద్రాన్ని రోజూ అధికారులు తనిఖీ చేయాలని, నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు

# మంచిర్యాలలో భక్తి శ్రద్ధలతో ఘనంగా " హనుమాన్ జయంతి" వేడుకలు

## జై శ్రీరామ్.. జై హనుమాన్ నినాదాలతో మార్మోగిన ఆలయాలు

## కొండగట్టుకు భారీగా తరలిన హనుమాన్ దీక్ష స్వాములు

**మంచిర్యాల, 12, మే (ప్రజాజ్యోతి):** మంచిర్యాలలో భక్తి శ్రద్ధలతో ఘనంగా " హనుమాన్ జయంతి" వేడుకలు మంగళవారం జరిగాయి .హనుమాన్ జయంతి సందర్భంగా మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పట్టణంలోని పాత మంచిర్యాల హనుమాన్ మందిరం, హమాలివాడ ఆంజనేయ స్వామి ఆలయం, సాయికుంట హనుమాన్ దేవాలయం, విశ్వనాథ ఆలయం, హైటెక్ సిటీ సమీపంలోని గరిమెళ్ల శ్రీ వీర హనుమాన్ మందిరంతో పాటు పలు రామాలయాలు, ఆంజనేయస్వామి దేవాలయాలు భక్తులతో కిటకిట లాడాయి. తెల్లవారుజామున 5 గంటల నుంచే ఆలయ ద్వారాలు తెరుచుకోగా, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఆలయాలను విద్యుద్దీపాలు, పూలతో కోభయమానంగా అలంకరించ గా, భక్తి గీతాలు, శ్రీరామ నామస్మరణతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. నుమాన్ దీక్షలు చేపట్టిన స్వాములు కాషాయ వస్త్రాలు ధరించి "జై శ్రీరామ్.. జై హనుమాన్" నినాదాలతో స్వామిని కీర్తిస్తూ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. స్వాములతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా కార్యక్రమాల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆంజనేయ స్వామి జయంతి వేడుకలను హనుమాన్ భక్తులు ఘనంగా నిర్వహించారు. రామాలయాలు, ఆంజనేయస్వామి ఆలయాల్లో ఉదయం నుంచే ప్రత్యేక పూజలు కొనసాగాయి. హనుమాన్ దీక్ష స్వాములు మాల విరమణ కోసం కొండగట్టుకు బయలుదేరారు. ఈ సందర్భంగా హనుమాన్ దీక్ష లక్ష్యసాధనకు ముందు గురుస్వామి రాజగోపాల్ మాట్లాడుతూ హనుమాన్ దీక్షలో నియమ నిష్ఠలు, భక్తి, ఆత్మశుద్ధికి ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. రెండు జయంతులకు ప్రత్యేకత ఉందని, హనుమంతుని ఆరాధన ద్వారా ధైర్యం, ఆధ్యాత్మిక శక్తి పెరుగుతాయని వివరించారు. గర్మిళ్ల ఓవర్ బ్రిడ్జి సమీపంలోని శ్రీ



వీర హనుమాన్ మందిరంలో ఆలయ పూజారి వామనభట్ల వెంకటరమణ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. హనుమంతునికి వడమాలలు, ఆకుపూజలు, ప్రత్యేక అలంకరణలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. హనుమాన్ దీక్ష స్వాములు పాదయాత్రగా కొండగట్టు వైపు బయలుదేరి, అక్కడ ఆంజనేయ అంజన్న స్వామిని దర్శించుకుని తమ దీక్షలను విరమించనున్నారు. పాదయాత్రలో పాల్గొన్న భక్తులు భజనలు, శ్రీరామ నామస్మరణతో ముందుకు సాగారు. పట్టణంలోని ప్రధాన వీధుల్లో భక్తుల రాకపోకలతో సందడి నెలకొంది. ఈ సందర్భంగా ఆలయ పూజారి వామనభట్ల వెంకటరమణ శర్మ మాట్లాడుతూ హనుమంతుడు భక్తి, బలం, ధైర్యానికి ప్రతీక అని తెలిపారు. శ్రీరాముడిపై అపారమైన విశ్వాసంతో సేవ చేసిన మహాభక్తుడిగా హనుమంతుడు నిలిచాడన్నారు. హనుమాన్ జయంతి రోజున హనుమాన్ చాలీసా పారాయణం, సుందరకాండ పఠనం, వడమాల సమర్పణ, ఆకుపూజలు చేయడం వల్ల శుభఫలితాలు కలుగుతాయని భక్తులకు వివరించారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకలతో ఆలయాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకోగా, భక్తుల భజనలు, మంత్రోచ్చారణలతో భక్తిమయ వాతావరణం నెలకొంది.

# పవర్ ప్లాంట్‌లో వైద్య ఆరోగ్య అవగాహన కార్యక్రమం

### వడదెబ్బ, డెంగ్యూ, క్యాన్సర్ నివారణపై ప్రజలకు సూచనలు

**జైపూర్ మే 12 ప్రజా జ్యోతి** వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం జైపూర్ పవర్ ప్లాంట్‌లో విస్తృత వైద్య ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ అనిత హాజరై ప్రజలకు పలు ఆరోగ్య అంశాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అసంక్రమణ వ్యాధులైన బీపీ, మధుమేహం వంటి వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించడం వారికి అవసరమైన మందులు అందించడం క్యాన్సర్ లక్షణాల పై అవగాహన కల్పించడం చేపట్టినట్లు తెలిపారు. మహిళల్లో గర్భాశయ క్యాన్సర్ నివారణకు 14 సంవత్సరాలు నిండిన బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఎంతో ఉపయోగకరమని వివరించారు. ముందస్తు జాగ్రత్తలతో క్యాన్సర్‌ను నివారించవచ్చని పేర్కొన్నారు. అదేవిధంగా మలేరియా,డెంగ్యూ,చికెన్ గున్యా వంటి కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా దోమల పెరుగుదలను అరికట్టవచ్చని తెలిపారు. వాతావరణ మార్పులతో వచ్చే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో వడదెబ్బపై ప్రత్యేక



అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని డాక్టర్ అనిత తెలిపారు. అధిక ఉష్ణోగ్రతలు, వేడి గాలుల కారణంగా డీహైడ్రేషన్, వడదెబ్బ వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని సరైన సమయంలో చికిత్స తీసుకోకపోతే ప్రాణాపాయం సంభవించే అవకాశముందని హెచ్చరించారు. ప్రజలు ఎక్కువగా నీరు తాగడం ఎండలో అవసరం లేకుండా తిరగకపోవడం తేలికపాటి దుస్తులు ధరించడం వం టి జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ ముస్తాఫా,డాక్టర్ సింధూర, డాక్టర్ పద్మజ, సీహెచ్‌వో రాజిరెడ్డి, పవర్ ప్లాంట్ అధికారులు, సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది,పోలీసు సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గ్రామ కమిటీల ఏర్పాటు

### ఆసక్తి గల కార్యకర్తలకు దరఖాస్తుల ఆహ్వానం



PROFORMA / BIODATA
APPLICATION FOR THE POST OF
NAME
FATHER'S NAME
DATE OF BIRTH/AGE
PRESENT DESIGNATION
DATE OF APPOINTMENT
CONSTITUENCY
DISTRICT
MANDAL
MUNICIPALITY/ TOWN
VILLAGE
CASTE (SOCIAL STATUS)
SUB CASTE
PHONE NUMBER
MAIL ID
VOTER ID
PERMANENT ADDRESS FOR CORRESPONDANCE
POLITICAL EXPERIENCE
DATE
PLACE
SIGNATURE OF THE APPLICANT

**జైపూర్ మే 12 ప్రజా జ్యోతి** కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయడానికి జైపూర్ మండలంలో గ్రామ కమిటీల ఏర్పాటు చేపడుతున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు చల్ల విశ్వంభర్ రెడ్డి తెలిపారు. మండల కమిటితో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో పార్టీ గ్రామ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ పట్ల నిబద్ధత కలిగిన కార్యకర్తలు యువ నాయకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆసక్తి గల అభ్యర్థులు మే 13, 2026 బుధవారం రోజున దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. మండల కేంద్రంలోని సాగర్ రావు హోటల్ వద్ద దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. దరఖాస్తులు చేసిన వారిలో అర్హులను ఎంపిక చేసి గ్రామ కమిటీ అధ్యక్షులు కార్యదర్శులుగా నియమించనున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తులు చేయదలచిన వారు ఉదయం 10 గంటలకు సాగర్ రావు హోటల్ వద్దకు హాజరుకావాలని కోరారు.

# రౌట సంకేపల్లిలో 'కొమురం భీము స్ఫూర్తి గ్రామోత్సవం'

### మే 29న గవర్నర్ శివప్రతాప్ శుక్ల రాక

### సన్నాహక సమావేశంలో సర్పంచుల చర్చ



**ఆసిఫాబాద్ మే 12 ప్రజా జ్యోతి** అమరజీవి కొమురం భీము, ఎడ్ల కొండు జన్మస్థలమైన రౌట సంకేపల్లిలో మే 29, 2026 శుక్రవారం 'కొమురం భీము స్ఫూర్తి గ్రామోత్సవం-2026' నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ గౌరవ శ్రీ శివప్రతాప్ శుక్ల ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. గ్రామాన్ని దత్తత తీసుకున్న గౌరవ శ్రీ రాయపూడి ఆశాలత కుమారుడు శ్రీ నాగేంద్ర ఆదేశాల మేరకు మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు కొమురం భీము జిల్లా గ్రామ పంచాయతీ సర్పంచులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. గ్రామోత్సవాన్ని విజయవంతం చేసేందుకు జన సమీకరణపై వివిధ పార్టీల సర్పంచులు చర్చించారు. తమ అభిప్రాయాలు, సలహాలు, సూచనలను వెల్లడించారు. కార్యక్రమంలో చైర్మన్ మడావి గుణవంత్‌రావు, గౌరవ సలహాదారు సిడాం అర్జు మాస్టర్, కోఆర్డినేటర్ కొమురం వెంకటేష్, ఆర్జీజీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరచకి కేశవరావు, పర్ధన్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పేందోర్ సుధాకర్, కుర్సంగ మెతీరాం, మడావి నర్సింగ్ రావు, ఆత్రం రఘు, టేకం గంగారం, కొమురం సీతారాం, రాయిసిడాం బుదుబాయి, దాసరి విజయమ్మ, దత్తత గ్రామ సర్పంచ్ ఆత్రం కొండు కుంరం వందన ఏ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బ్రహ్మంగారి ఆలయ 7వ వార్షికోత్సవం

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి



**ఆసిఫాబాద్ మే 12 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ కేంద్రంలోని దస్నాపూర్‌లో గల శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ 7వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమ కార్యక్రమాలు నిర్వహించారు.వార్షికోత్సవ వేడుకల్లో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోవలక్ష్మిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకురాలు మర్సకోల సరస్వతి, మున్సిపల్ చైర్మన్ ఆకాష్, వైస్ చైర్మన్ ఎం.డి. అహ్మద్, కౌన్సిలర్ సాలంబిన్ అహ్మద్, నాయకులు దూడల అశోక్, సాయిశ్రావణ్ పాల్గొన్నారు. అలాగే ఆలయ కమిటీ సభ్యులు, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## చేతన ఫౌండేషన్ సౌజన్యంతో మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

ఆధ్వర్యంలో కోనేరు ట్రస్ట్ నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని

రిబన్ కట్ చేసి ప్రారంభించిన బెజ్జూర్ సర్పంచ్ దుర్గం సరోజ:



**మే 12, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియో జక వర్గం బెజ్జూర్ మండల కేంద్రంలో చేతనఫౌండే షన్ సిర్పూర్ (టి) మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో కోనేరు ట్రస్ట్ నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణను విద్యార్థులు, యువకులు సద్విని యోగం చేసుకో వాలి. బెజ్జూర్ మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఎదురు గా ఉచిత కంప్యూటర్ శిక్షణకేంద్రాన్ని బెజ్జూరు మండల సర్పంచ్ దుర్గం సరోజ, తిరుపతి రెబ్బిన్ కట్ చేసి ప్రారంభిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ 40 రోజుల పాటు నిర్వహించే ఈ ఉచిత కంప్యూటర్ శిక్షణను నేర్చుకొని సర్టిఫికెట్ ధ్రువ పత్రను పొందాలని తెలిపారు. ఉచిత కంప్యూటర్ శిక్షణతో స్వయం ఉపాధి తో పాటు ఉద్యోగ అవకాశాలు పుష్కలంగా ఉంటాయని అన్నారు. అందువల్ల విద్యార్థులు యువత ఈ వేసవి సెలవు లలో కంప్యూటర్ నేర్చుకో వాలని సూచించారు. ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అడ్మిషన్ ప్రక్రియ కోసం ఈ క్రింది చరవాణి నంబర్ ద్వారా 8639460731 పూర్తి వివరాలు తీసుకొని అడ్మిషన్ పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు మాజీ కోఆప్షన్ సభ్యులు మాజీ సర్పంచ్లు,తాజా సర్పంచ్లు, కార్యకర్తలు కోనేరు అభిమానులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై తక్షణమే స్పందించి సత్వర న్యాయం జరుగుతుందనే నమ్మకం కల్పించాలి

### మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్



**మంచిర్యాల, 12, మే (ప్రజా జ్యోతి):** బాధితులు ఇచ్చే ఫిర్యాదుల పై తక్షణమే స్పందిస్తూ, వారికి సత్వర న్యాయం జరుగుతుందనే నమ్మకం కల్పించాలని మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్ పోలీసు అధికారులకు సూచించారు. మంచిర్యాల జోన్ పరిధిలోని సీసీసీ నస్పూర్ పోలీస్ స్టేషన్‌ను మంగళవారం డీసీపీ సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్‌కు చేరుకున్న డీసీపీకి అధికారులు మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన ఆయన, స్టేషన్ రిసెప్షన్, సీసీటీఎన్ఎస్ విభాగం, సిబ్బంది పనితీరు గురించి అడిగి తెలుసు కున్నారు. అలాగే స్టేషన్ నిర్వహణకు సంబంధించిన రికార్డులు, రౌడీ షీటర్లు, అనుమానితుల వివరాలు, పెండింగ్‌లో ఉన్న కేసుల ఫైళ్లను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది సమస్యలను కూడా తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ, వాహనాల తనిఖీలు చేపట్టి విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలని సూచించారు. ప్రతి కానిస్టేబుల్‌కు కేటాయించిన కాలనీలు, గ్రామాలను తరచూ సందర్శించి ప్రజలు, యువతతో మాట్లాడి శాంతిభద్రత లకు సంబంధించిన సమస్యలను తెలుసుకోవాలని తెలిపారు. ప్రజలు తమ ఇళ్లలో, వ్యాపార సంస్థల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకు నేలా అవగాహన కల్పించాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని, చట్టవ్యతి రేక కార్యకలాపాలపై నిఘా ఉంచాలని ఆదేశించారు. ముఖ్యంగా కళాశాలలు, పాఠశాలల పరిసరాల్లో పొగాకు ఉత్పత్తుల విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీల్లో మంచిర్యాల రూరల్ సీఐ రవీందర్, ఎస్ఐ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# టీబీ ముక్త్ భారత్ అభియాన్ 2.0 కార్యక్రమంలో భాగంగా

### క్షయ వ్యాధి, నివారణ జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన

### సూపర్వైజర్ అబ్దుల్ ఖాదర్, పాల్గొన్న గ్రామ సర్పంచ్ వసాకే పుల్లవాయి:

### సెక్రెటరీ రాజేష్,, మాలి సంఘం జనరల్ సెక్రెటరీ వాసాకే హనుమంతు:







**మే 12, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియో జకవర్గంలోని సిర్పూర్ కాగజ్నగర్ మండలం కోసిని గ్రామంలో టిబి సూపర్వైజర్ అబ్దుల్ ఖాదర్ ఆధ్వర్యంలో నిర్వహించిన టిబి ముక్త్ భారత్ అభియాన్ 2.0 కార్యక్రమాన్ని ప్రజా ప్రతి నిధులతో కలిసి ఘనంగా నిర్వహించడం జరిగిందని టిబి సూపర్వైజర్ అబ్దుల్ ఖాదర్ ఒక ప్రకటనలో తెలిపారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ 2.0 కార్యక్రమానికి కోసిని గ్రామ సర్పంచ్ వాసాకే పుల్లాబాయి, సెక్రెటరీ రాజేష్,మండల మాలి సంఘం జనరల్ సెక్రెటరీ వాసాకే హనుమంతు ముఖ్య అతిథులుగా పాల్గొని సూపర్వైజర్ అబ్దుల్ ఖాదర్ తో కలిసి టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని సూపర్వైజర్ అబ్దుల్ ఖాదర్ తెలిపారు. టిబి ముక్త్ భారత్ అభి యాన్ 2.0 కార్యక్రమాన్ని పీహెచ్సీ సిబ్బంది వరుణ్, రుతుక్లారా నరేష్,, శ్రీదేవి, యువరాజ్, మంజుల, సంధ్య, సహకారంతో నిర్వహించడం జరిగిందని టీబీ సూపర్వైజర్ అబ్దుల్ ఖాదర్ తెలిపారు. క్షయ వ్యాధి (టిబి)పై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని ఇట్టి వ్యాధిని నివారించడానికి ప్రజలకు పలుసూచనలు, సలహాలు చేయడంతో పాటు క్షయ వ్యాధి నిర్మూలన పై వివరించి, విశ్లేషించి, క్రుప్తకరించి నివారణ చర్యలపై అవగాహన కల్పించడం జరిగిందని టీబీ సూపర్వైజర్ అబ్దుల్ ఖాదర్ తెలిపారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించ డమేనని సూపర్వైజర్ అబ్దుల్ ఖాదర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని టిబి వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, చికిత్సపై అవగాహన పొందారు. టిబి వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని నిర్వాహకులు అబ్దుల్ ఖాదర్.

## నేర చరిత్ర కలిగిన పలువురి బైండోవర్.

**శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే చర్యలు తప్పవు.ఎస్.ఐ ఉదయ్ కిరణ్**



**జన్నారం,మే12(ప్రజాజ్యోతి)** జన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలో నేర చరిత్ర కలిగిన వ్యక్తులని, అనుమానిత వ్యక్తులని మరియు రౌడీ షీటర్లను దాదాపు పది మందిని మంగళవారం రోజున మండల తాసిల్దార్ ఐక్కయ్య ఎదుట బైండోవర్ చేసినట్లు జన్నారం ఎస్సై ఉదయ్ కిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.ఐ ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ జన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న నేరచరిత్ర కలిగిన వ్యక్తులని అనుమానిక వ్యక్తులని మరియు రౌడీ షీటర్ల పై ప్రత్యేక తనిఖీలు మరియు నిఘా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అటువంటి వారిని దేశానికి పిలిపించి వారి ప్రవర్తన పై ప్రత్యేక కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. ప్రజల శాంతిభద్రతలకు బంధం కలిగించే విధంగా ఎటువంటి నేర కార్యకలాపాలకు పాల్పడవద్దని, అటువంటి వారిపై చట్టరీత్యా గడిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు మంచి ప్రవర్తన కలిగి ఉండడం మరియు శాంతి భద్రతలను కాపాడడం కోసం వారిని బైండోవర్ చేసినట్లు తెలిపారు. పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా నేర కార్యకలాపాల గురించి సమాచారం అందించి పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్.ఐ ఉదయ్ కిరణ్ కోరారు.

## తీర్మాన ప్రతిని సమర్పించడంలో ఆలస్యంపై సర్పంచ్‌కు షోకాజ్ నోటీసు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, 12, మే (ప్రజా జ్యోతి):** ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి సంబంధించిన గ్రామ పంచాయతీ తీర్మానం ప్రతిని సమర్పించడంలో జాప్యం జరిగిన నేపథ్యంలో చెన్నూర్ మండలం సోమన పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ తోకల మల్లేష్‌కు షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలో నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ప్రాజెక్టును ప్రాధాన్యతగా అమలు చేస్తోందన్నారు. ఇందులో భాగంగా మంచిర్యాల జిల్లాలోని చెన్నూర్ మండలం సోమనపల్లి గ్రామ పంచాయతీలో పాఠశాల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసి, అవసరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేయనున్నట్లు తెలిపారు. అయితే పాఠశాల నిర్మాణానికి అవసరమైన గ్రామ పంచాయతీ తీర్మానం ప్రతిని సమర్పించడంలో విపరీతమైన జాప్యం జరుగుతున్నట్లు గమనించినట్లు తెలిపారు. ఈ విషయ మై సరైన వివరణ కోరుతూ సర్పంచ్‌కు షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు వెల్లడించారు. సకాలంలో వివరణ అందించని పక్షంలో తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం--2018లోని సెక్షన్ 37(5) ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా రామనామ స్మరణతో మారుమ్రోగిన ఆలయాలు



**జన్నారం,మే12(ప్రజాజ్యోతి)** హనుమాన్ జయంతి సందర్భంగా జన్నారం మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో ఆంజనేయ స్వామి దేవాలయంలో రామనామ స్మరణతో మారు మ్రోగాయి. హనుమాన్ జయంతిని పురస్కరిం చుకొని మంగళవారం రోజున జన్నారం పట్టణంలోని అభయాం జనేయ సహిత మహాలక్ష్మి దేవాలయంలో ఆలయ అర్చకులు గుండి గణేష్ శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రాలతో హోమ యజ్ఞా లు నిర్వహించారు. హనుమాన్ స్వాములు హోమంలో పాల్గొని పూజలు చేశారు. గ్రామ,పట్టణ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆంజనేయ స్వామి, అమ్మ వార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులం దరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, గ్రామంలో సుభిక్షం వెల్లివిరియాలని పూజలు చేశారు. హోమం అనంతరం తీర్థప్రసాదాలు అందజేసి అన్న ప్రసాదం చేశారు. ఈ కార్యక్ర మంలో హనుమాన్ భక్తులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి: కలెక్టర్ హరిత**



**ఆసిఫాబాద్ , మే 12: ప్రజా జ్యోతి** జిల్లాలో యాసంగి వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కాగజ్‌నగర్ మండలం జంబుగా గ్రామంలోని కొనుగోలు కేంద్రాన్ని సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి ఆమె సందర్శించారు. కేంద్రాల్లో రైతులకు తాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించాలని, గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి మిల్లులకు తరలించాలని, రైస్ మిల్లర్లు జాప్యం లేకుండా దిగుమతి చేసుకోవాలని చెప్పారు. అకాల వర్షాలకు ధాన్యం కుప్పలను టార్పాలిన్‌లతో కప్పాలని, రైతులు ఎండ తీవ్రత దృష్ట్యా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వాహనాలు, స్థానిక హమాలీలను వినియోగించుకోవాలని, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అనంతరం కాగజ్‌నగర్ 6వ వార్డులో ఇండ్ల గణన సర్వేను పరిశీలించారు. జూన్ 9 వరకు జరిగే గణనలో 33 ప్రశ్నలకు స్పష్టంగా వివరాలు నమోదు చేయాలని ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు సూచించారు. సంక్షేమ పథకాల అమలు జనగణన ఆధారంగా జరుగుతుందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మధుకర్, కేంద్ర నిర్వాహకులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఐటీఐ లో అడ్మిషన్లు ప్రారంభం.



జన్నారం,మే12(ప్రజా జ్యోతి) 2026 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ ఐటీఐ, ఏటీసీ కోర్సుల్లో ప్రవేశాలకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ బండి రాములు తెలిపారు. మంగళవారం రోజున ఆయన మాట్లాడుతూ.. ఎన్సీవీటీ విధానం కింద ఏటీసీ, ఐటీఐ ట్రేడుల్లో ప్రవేశాలకు మే 14 నుంచి జూన్ 8 వరకు వెబ్‌సైట్ లో ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని,10వ తరగతి లేదా 8వ తరగతి ఉత్తీర్ణత అయి ఉండాలని,01-08-2026 నాటికి 14 సంవత్సరాలు నిండి ఉండాలన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తు పూర్తి చేసిన అభ్యర్థులు ప్రింట్ కాపీని, రూ. 100/- రిజిస్ట్రేషన్ ఫీజుతో సమీప ఏటీసీ లేదా ఐటీఐలో వెరిఫికేషన్ చేయించుకోవాలని పేర్కొన్నారు.

## ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

**కొమురం భీం జిల్లా కలెక్టర్ కె.హరిత**



**మే 12, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో ఓటరు మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. మంగళవారం జిల్లాలోని సిర్పూర్ (టి) నియోజక వర్గానికి సంబంధించిన మండలాల తహసిల్దార్లు, ఎ పి ఎం లు, ఐ సి డి ఎస్ సూపర్వైజర్లు, బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటరు మ్యాపింగ్ సమర్థవంతంగా చేపట్టాలని, జిల్లాలో మ్యాపింగ్ శాతం తక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. అధికారులు సమన్వయంతో పని చేసి మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని, పంచాయతీ కార్యదర్శులు బూత్ స్థాయి అధికారులకు పూర్తి స్థాయిలో సహకారం అందించాలని తెలిపారు. అనంతరం వరి ధాన్యం కొనుగోలు, గోనె సంచుల లభ్యత, భూభారతి దరఖాస్తుల పరిశీలన, ధ్రువపత్రాల జారీ, పెండింగ్ అంశాలపై తహసిల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు చేపట్టాలని, రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాలలో సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. అకాల వర్షాల నేపథ్యంలో అవసరమైన గోనె సంచులు, టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. వివిధ భూ సమస్యలపై భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వివిధ ధృవపత్రాల కొరకు వచ్చిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు (13, మే) జాతీయ రిసెప్షనిస్టుల దినోత్సవం

### సేవా సంస్కృతికి ప్రతీక




మంచిర్యాల, 13, మే (ప్రజా జ్యోతి):ప్రతి కార్యాలయం, ఆసుపత్రి హోటల్, విద్యాసంస్థ లేదా సంస్థలోకి అడుగు పెట్టి నప్పుడు ముందు గా కనిపించే వ్యక్తి రిసెప్షనిస్టు. వారి చిరున వ్వు, మాట్లాడే తీరు, సహాయక స్వభావం ఆ సంస్థపై తొలి అభిప్రా యాన్ని కలిగిస్తాయి. అందుకే రిసెప్షనిస్టుల ను "సంస్థ ముఖచిత్రం'గా అభివర్ణిస్తారు. ఈ సేవా భావాన్ని గౌరవిస్తూ ప్రతి సంవత్సరం మే నెల రెండవ బుధవారం "జాతీయ రిసెప్షనిస్టుల దినోత్సవం "ను నిర్వహిస్తారు. ఈ ఏడాది ఈ దినోత్సవం మే 13న వచ్చింది.

**రిసెప్షనిస్టుల కీలక పాత్ర**

రిసెప్షనిస్టుల బాధ్యతలు కేవలం ఫోన్ కాల్స్ అందుకోవడం లేదా సందర్శకులను స్వాగతించ డం మాత్రమే కాదు. సంస్థలో సమాచార వ్యవస్థను సమర్థంగా నిర్వహించే ప్రధాన కేంద్రంగా వారు వ్యవహరి స్తారు. సందర్శకులకు మార్గనిర్దేశం చేయడం, సమావేశాల సమన్వయం, అపాయింట్‌మెంట్ల నిర్వహణ, అత్యవసర పరిస్థితుల్లో స్పందించడం వంటి అనేక బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తారు.

ఆసుపత్రుల్లో రోగులకు ధైర్యం చెప్పడం, హోటళ్లలో అతిథులను ఆతిథ్యంతో పలకరించడం, కార్యాలయాల్లో కష్టమర్లకు సరైన సమాచారం అందించడం ద్వారా సంస్థ ప్రతిష్టను పెంచడంలో రిసెప్షనిస్టుల పాత్ర ఎంతో కీలకమైంది. వారి వినయం, సమయపాలన, కమ్యూనికేషన్ నైపుణ్యాలు సంస్థ విజయానికి బలంగా నిలుస్తాయి.

**ఆధునిక యుగంలో పెరిగిన బాధ్యతలు.. ..**

డిజిటల్ యుగంలో రిసెప్షనిస్టుల పనితీరు మరింత విస్తరించింది. కంప్యూటర్ పరిజ్ఞానం, ఆన్‌లైన్ కమ్యూనికేషన్, డేటా నిర్వహణ వంటి నైపుణ్యాలు ఇప్పుడు అత్యవసరంగా మారాయి. బహుభాషా పరిజ్ఞానం, ఒత్తిడిని ఎదుర్కొనే సామర్థ్యం కూడా ఈ వృత్తిలో ముఖ్య పాత్ర పోషిస్తున్నాయి.కరోనా సమయంలో ఆసుపత్రులు, కార్యాలయా లు, సేవా సంస్థల్లో పనిచేసిన రిసెప్షనిస్టులు ప్రజలకు ధైర్యం చెబుతూ సేవలందించారు. క్లిష్ట పరిస్థితుల్లో కూడా తమ విధులను నిర్వర్తించి నిజమైన సేవా యోధులుగా నిలిచారు.

**గౌరవం ఇవ్వాల్సిన వృత్తి**

రిసెప్షనిస్టుల పని సాధారణం గా కనిపించినప్పటికీ, అది అధిక ఓర్పు, సహనం, బాధ్యత అవసరమయ్యే వృత్తి. ప్రతి రోజూ అనేక మందితో వ్యవహరించాల్సి రావడం వల్ల మానసిక ఒత్తిడి కూడా అధికంగానే ఉంటుంది. అయినప్పటికీ వారు చిరునవ్వుతో సేవలందించడం విశేషం.అందువల్ల సంస్థలు రిసెప్షనిస్టులకు సరైన వేతనం, శిక్షణ, గౌరవం మరియు సురక్షితమైన పని వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉంది. ఉద్యోగులందరూ వారిని గౌరవంతో చూడాలని, సమాజం కూడా ఈ వృత్తి విలువను గుర్తించాలని సామాజిక విశ్లేషకులు ఆళ వందార్ వేణు మాధవ్ అభిప్రాయం వ్యక్తం చేశారు.జాతీయ రిసెప్షనిస్టుల దినోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాదు; సేవా సంస్కృతిని గుర్తుచేసే ప్రత్యేక రోజు. వినయం, సహనం, సమన్వయం, మానవీయత కు ప్రతీకలైన రిసెప్షనిస్టులు ప్రతి సంస్థ విజయానికి అజ్ఞాత శక్తిగా నిలుస్తున్నారు.


# "ప్రజాజ్యోతి" లో నల్ల సూర్యుల వేతనాలను నిర్ణయిం పై ప్రత్యేక కథనం

**నల్ల సూర్యుల వేతనాలను నిర్ణయించే 12వ వేతన ఒప్పందం పై మబ్బులు..**

**ఎన్‌సీడబ్ల్యూఏ-11 గడువు ముగుస్తుండడంతో బొగ్గు కార్మికుల్లో ఆందోళన**

**కొత్త లేబర్ కోడ్స్ అమలుతో బొగ్గు కార్మిక సంఘాల్లో పెరుగుతున్న అనుమానాలు**

**జేబీసీసీఐ భవిష్యత్తుపై అనిశ్చితి త్వరగా 12వ వేతన కమిటీని ఏర్పాటు చేయాలని సంఘాల డిమాండ్**




మంచిర్యాల, మే 12 (ప్రజాజ్యోతి): నల్ల సూర్యుల వేతనలను నిర్ణయించే జేబీసీసీఐ భవిష్యత్తుపై మబ్బులు కమ్ము తున్నాయి. ఎన్‌సీడబ్ల్యూఏ-11 గడువు ముగుస్తుండటంతో బొగ్గు కార్మికుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. కొత్త లేబర్ కోడ్ ల అమలుతో వేతనలను నిర్ణయించే జేబీసీసీఐ కమిటీ ఏర్పాటు వ్యవస్థపై అనిశ్చితి మొదలు అయింది .దేశ బొగ్గు పరిశ్రమలో దశాబ్దాలుగా కొనసాగు తున్న వేతన చర్చల వ్యవస్థ జేబీసీసీఐ (జాయింట్ బైపార్టైట్ కమిటీ ఫర్ కోల్ ఇండస్ట్రీ) ఉనికిపైనే ఇప్పుడు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దేశ బొగ్గు పరిశ్రమలో దశాబ్దాలుగా కొనసాగుతున్న వేతన చర్చల వ్యవస్థ జేబీసీసీఐ (జాయింట్ బైపార్టైట్ కమిటీ ఫర్ కోల్ ఇండస్ట్రీ) భవిష్యత్తుపై అనిశ్చితి నెలకొంది. ప్రస్తుతం అమల్లో ఉన్న ఎన్‌సీడబ్ల్యూఏ-11 (నేషనల్ కోల్ వేజ్ అగ్రిమెంట్-11) గడువు 2026 ,జూన్ 30తో ముగియనుండగా, తదుపరి అమలులోకి రావాల్సిన న్‌సీడబ్ల్యూఏ-12పై ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పష్టత రాకపోవడం దేశవ్యాప్తంగా బొగ్గు కార్మికుల్లో ఆందోళనకు దారితీస్తోంది. ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న కొత్త లేబర్ కోడ్స్ నేపథ్యంలో బొగ్గు పరిశ్రమలో కొనసాగుతున్న ద్వైపాక్షిక చర్చల వ్యవస్థపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జేబీసీసీఐ వ్యవస్థ కొనసాగుతుందా..? లేక కొత్త విధానాలతో దానిని బలహీనపరుస్తారా..? అన్న చర్చ ప్రస్తుతం కార్మిక వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. బొగ్గు పరిశ్రమలో కార్మికుల వేతనాలు, అలవెన్సులు, పదోన్నతులు, సేవా నిబంధనలు, ఉద్యోగ భద్రత, సంక్షేమం వంటి కీలక అంశాలపై యాజమాన్యం-కార్మిక సంఘాల మధ్య చర్చలు జరిపే ప్రధాన వేదికే జేబీసీసీఐ. కోల్ ఇండియా మరియు దాని అనుబంధ సంస్థల్లో కంపెనీ స్థాయి నుంచి ప్రాజెక్టు స్థాయి వరకు అనేక కమిటీలు ప్రస్తుతం కొనసాగుతున్నాయి. భద్రతా కమిటీలు గనుల్లో ప్రమాదాల నివారణ, కార్మికుల రక్షణ చర్యలను పర్యవేక్షిస్తుండగా, సంక్షేమ కమిటీలు నివాసాలు, తాగునీరు, ఆసుపత్రులు, విద్యా సదుపాయాలపై నిర్ణయాలు తీసుకుంటున్నాయి. ఉత్పత్తి కమిటీలు గనుల పనితీరు, యంత్రాల వినియోగం, ఉత్పత్తి లక్ష్యాలపై సమీక్షలు నిర్వహిస్తున్నాయి. ఈ కమిటీల ద్వారానే కార్మికుల సమస్యలు నేరుగా యాజమాన్య దృష్టికి వెళ్లే అవకాశం ఇప్పటివరకు లభిస్తోంది. అయితే కొత్త లేబర్ కోడ్స్ అమలుతో యూనియన్ల గుర్తింపు విధానం, చర్చల వ్యవస్థ, ఉద్యోగ భద్రత, సంక్షేమ విధానాల్లో కీలక మార్పులు చోటుచేసుకునే అవకాశముందని కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి. దీంతో ప్రస్తుతం కొనసాగు తున్న జేబీసీసీఐ వంటి ద్వైపాక్షిక వ్యవస్థల అవసరాన్ని తగ్గించే ప్రయత్నాలు జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. 12వ వేతన ఒప్పందం పై కోల్ ఇండియా ,దేశం లోని అన్ని బొగ్గు గనుల యాజమాన్యాలతో అలాగే అవసరం అయితే ప్రత్యేక పరిణామాలతో కేంద్ర ప్రభుత్వం తో చర్చలు జరిపి ప్రధాన కార్మిక సంఘాలైన ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ, హెచ్‌ఎంఎస్, బీఎంఎస్ ఇప్పటికే ఈ అంశంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. వీటితో పాటు తెలంగాణలో సుదీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణి ప్రధాన కార్మిక సంఘం తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) కూడా వెంటనే 12వ వేతన కమిటీని ఏర్పాటు చేసి చర్చలు ప్రారంభించా లని డిమాండ్ చేస్తోంది. ప్రస్తుతం ఎన్‌సీడబ్ల్యూఏ-12 కోసం కొత్త కమిటీ ఎప్పుడు ఏర్పాటు అవుతుంది..? జేబీసీసీఐ కొనసాగింపుపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది..? అనే అంశాలపై స్పష్టత లేకపోవడంతో బొగ్గు కార్మికుల్లో ఆందోళన మరింత పెరుగుతోంది. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం నుంచి గానీ, కేంద్ర బొగ్గు గనుల శాఖ నుంచి గానీ, కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి నుంచి గాని12వ వేతన ఒప్పందం, దానికి కొత్త కమిటీ ఏర్పాటు, జేబీసీసీఐ కొనసాగింపుపై ఎలాంటి స్పష్టమైన ప్రకటన గడువు సమీపిస్తున్నా ఇంతవరకు వెలువడకపోవడం గమనార్హం. కార్మిక సంఘాల నేతల అభిప్రాయం ప్రకారం, జేబీసీసీఐ వ్యవస్థ బలహీనపడితే వేతన చర్చల్లో కార్మికుల ప్రాతినిధ్యం తగ్గిపోవచ్చని ఆందోళన వ్యక్తమవుతోంది. ముఖ్యంగా ప్రైవేటీకరణ, అవుట్‌సో ర్సింగ్ పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఈ వ్యవస్థ మరింత అవసరమని వారు పేర్కొంటున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక లుగా నిలిచే బొగ్గు గని కార్మికుల భవిష్యత్తు, ఉద్యోగ భద్రత, సంక్షేమం వంటి అంశాలు ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలపైనే ఆధారపడి ఉన్నాయని కార్మిక సంఘాలు అభిప్రాయపడుతున్నాయి. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఎన్‌సీడబ్ల్యూఏ-12పై స్పష్టమైన ప్రకటన చేసి, జేబీసీసీఐ కొనసాగింపుపై హామీ ఇవ్వాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టే అవకాశాలు ఉన్నాయని హెచ్చరిస్తున్నాయి.

## బిస్కెట్ ప్యాకెట్‌లో పురుగులు

**సిర్పూర్(యు)లో వినియోగదారుడి ఆందోళన**



**ఆసిఫాబాద్ మే 12 ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(యు) మండల కేంద్రంలోని ముక్తార్ టేలా షాపులో కొన్న గుడ్ డే బిస్కెట్ ప్యాకెట్‌లో పురుగులు బయటపడ్డాయి. మంగళవారం స్థానిక వ్యక్తి బిస్కెట్ ప్యాకెట్ కొనుగోలు చేశాడు. ఇంట్లో తెరిచి చూడగా అందులో పురుగులు కనిపించడంతో అవాక్కయ్యాడు. వెంటనే షాపు నిర్వాహకుడికి తెలిపాడు. ఆహార భద్రతా అధికారులు దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి కల్తీ, నాణ్యతలేని వస్తువుల విక్రయాలను అరికట్టాలని వినియోగదారులు కోరుతున్నారు.

# ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

## రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

## వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న మంచిర్యాల జిల్లా కలెక్టర్ ,అధికారులు



**మంచిర్యాల, 12 మే (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలోని రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేగవంతం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ నుండి రాష్ట్ర మంత్రులు వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దనసరి అనసూయ (సీతక్క), తుమ్మల నాగేశ్వర్ రావు, ఉన్నతాధికారులతో కలిసి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియపై సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లు ప్రభుత్వ నిర్దేశిత విధానాల ప్రకారం సజావుగా నిర్వహించా లని సూచించారు. కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ధాన్యం రవాణాలో జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో గోనె సంచులు, టార్పాలిన్లు, క్లీనింగ్ మెషీన్లు, ఇతర అవసరమైన పరికరాలు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. హమాలీల సమస్యలు ఎక్కడా తలెత్తకుండా గుత్తేదారులు ప్రభుత్వ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని, నిర్లక్ష్యం వహించిన పక్షంలో క్రిమినల్ కేసులు నమోదు చేయాలని హెచ్చరించారు. జిల్లాల్లో లక్ష్యాలకు అను గుణం గా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని, సమస్యలు ఉన్న కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల వద్ద గ్రామస్థాయి అధికారులను ప్రత్యేకంగా నియమించాలని సూచించారు. ప్రతి జిల్లాలో కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారులను నియమించి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గోదాములు అందుబాటు లో లేని ప్రాంతాల్లో తాత్కాలికంగా ఫంక్షన్ హాళ్లు, కమ్యూనిటీ హాళ్లు, రైతు బజార్లలో ధాన్యం నిల్వ ఉంచే ఏర్పాట్లు చేయాలని సూచించారు. లారీలు అందుబాటులో లేని చోట ట్రాక్టర్లు, ఇతర రవాణా వాహనాలను వినియోగించాల ని తెలిపారు. వాతావరణ పరిస్థితులను నిరంతరం పరిశీలిస్తూ రైతులకు తగిన సూచనలు అందించాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియపై ప్రతికూల వార్తలు వెలువడిన సందర్భంలో వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్ల పేరుతో రిజాయిండర్లు విడుదల చేయాలని సూచించారు. వరి ధాన్యం కొనుగోలు తప్పనిసరిగా కొనుగోలు కేంద్రాల ద్వారానే జరగాలని, నేరుగా మిల్లులకు తరలించే చర్యలు చేపట్ట వద్దని మిల్లర్లకు వివరించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద టోకెన్ వ్యవస్థ, రసీదు విధానం ప్రభుత్వ నిర్దేశిత విధానాల ప్రకారం అమలు చేయాలని స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, జిల్లా పౌర సరఫరా అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా సహకార అధికారి సత్యనారాయణలతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి జాప్యం లేకుండా ప్రతిరోజూ నివేదికలు పంపించాలని, క్షేత్రస్థాయిలో పర్యటనలు నిర్వహిస్తూ కొనుగోళ్లు సజావుగా కొనసాగేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా కొనుగోలు చేసిన వెంటనే కేటాయించిన గోదాములు, రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, లారీలతో పాటు ట్రాక్టర్ల ద్వారా ధాన్యం తరలించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని పేర్కొన్నారు. లారీలు, హమాలీల కొరత లేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**4 గ్రామాల్లో కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ డేవిడ్**



**ఆసిఫాబాద్, మే 12: ప్రజా జ్యోతి** రైతు సంక్షేమంలో భాగంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాండ్‌గాం, వీరవెల్లి, దుబ్బగూడ, కుంబరి గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల ద్వారా మద్దతు ధర చెల్లించి నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. రైతులకు నగదు చెల్లింపు త్వరగా పూర్తి చేయాలని, కొనుగోలు ప్రక్రియలో ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. రైతులు తీసుకొచ్చే ధాన్యాన్ని శుభ్రపరచి, నాణ్యత ప్రమాణాలు పాటించేలా అవగాహన కల్పించాలని చెప్పారు.హమాలీ సమస్యలు తలెత్తకుండా చూడాలని, కొనుగోలు పారదర్శకంగా జరగాలని కేంద్ర నిర్వాహకులకు సూచించారు. అనంతరం శ్రీ కనకదుర్గ, రాజరాజేశ్వరి, భాగ్యలక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీస్, శ్రీ లక్ష్మీ భార్గవి ఇండస్ట్రీస్, శ్రీ మహాలక్ష్మి గ్రూప్ ఇండస్ట్రీస్ రైస్ మిల్లులను సందర్శించారు. లారీల నుంచి ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకోవాలని, సీఎంఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలని మిల్లర్లకు సూచించారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలో భాగంగా

**గవర్నమెంట్ డిగ్రీ కళా శాల కాగజ్నగర్లో యోగ ఫౌండేషన్ గురువు కొంగ సత్యనారాయణ అధ్యక్ష తన**

**విద్యార్థులకు కళాశాల ఇబ్బందికి యోగ శిక్షణ:**



**మే 12, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలోని సిర్పూర్ కాగజ్ నగర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల లో ఏం చేస్తే ప్రోగ్రాం ఆఫీసర్ తూడూరు దత్తాత్రేయ ఆధ్వర్యం లో ప్రజా పాలన ప్రణాళిక విద్యా వారోత్సవా లో భాగంగా యోగ ఫౌండేషన్ సీనియర్ యోగ గురువు కొంగ సత్యనారాయణ అధ్యక్షతన కళాశాల సిబ్బందికి విద్యార్థులకు యోగ శిక్షణ నిర్వహించారు. అనంతరం సీనియర్ యోగ గురువు కొంగ సత్య నారాయణ యోగ యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడమే కాకుండా దాని ప్రాధాన్యతను తెలియజేశారు. కళాశాల స్టాఫ్ అదేవిధంగా విద్యా ర్థులకు యోగ యొక్క ఆసనాలు కూడా అభ్యాసం చేయించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి వైస్ ప్రిన్సిపాల్ డా. లక్ష్మీ నరసింహం, కలశాల కోఆర్డినేటర్ దుర్గం జనార్ధన్,టీచింగ్,నాన్ టీచింగ్ స్టాఫ్ 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల సమస్యలు తీర్చాలని తహసిల్దార్ కు వినతిపత్రం



**లక్ష్మణ చాంద, మే 12 (ప్రజా జ్యోతి)**వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని తెలంగాణ న్యాయ సేవ ప్రజా చైతన్య సమితి మండల సభ్యులు గుడ్ల రంజిత్ అన్నారు. మంగళవారం రోజున ఆయన రైతులతో కలిసి డిప్యూటీ తహసిల్దార్ బాబు సింగ్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ముఖ్యంగా కొనుగోలు కేంద్రాల వద్ద గన్నీ సంచుల కొరత తో పాటు ధాన్యాన్ని మిల్లులకు తరలించడానికి రవాణా సౌకర్యం పెంచాలని ఆయన అన్నారు. లారీల కొరత ఉండటం వలన రైస్ మిల్లులకు ధాన్యం తరలించడానికి ఆలస్యం జరుగుతుందని, వర్షం కురిస్తే కొనుగోలు చేసిన వరి ధాన్యం తడిసిపోయి రైతులకు అపార నష్టం జరిగే అవకాశం ఉందని ఆయన అన్నారు. కావున కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే కొత్తపల్లి బ్రిడ్జి పనులను ప్రారంభిస్తాం

ఎమ్మెల్యే అనిల్ జాదవ్



ప్రజా జ్యోతి మే 12,(బజార్హత్నూర్) బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మంగళవారం బజార్ హత్నూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామస్తులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డులో గల బ్రిడ్జి నిర్మాణం త్వరగా పూర్తి చేసి సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. త్వరలోనే బ్రిడ్జి పనులను ప్రారంభిస్తామని తెలిపారు. కార్యక్రమంలో బజార్ హత్నూర్ సర్పంచ్ సాయన్న, డా. శేఖర్, వినిల్, రవి, రాజేందర్ తదితరులు ఉన్నారు.

## విద్యుత్ సమస్యలన్నీ పరిష్కరిస్తాం..

వినియోగదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న చైర్మన్ రామకృష్ణ .



సోన్, మే 12(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని విద్యుత్ ఉపకేంద్రంలో వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను మంగళవారం విద్యుత్ శాఖ చైర్మన్ సలంద్ర రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ మండలంలోని విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. ప్రతి విద్యుత్ సమస్యను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జఫ్రాపూర్ సర్పంచ్ రాజు రెడ్డి తమ గ్రామంలో లో వోల్టేజ్ సమస్య ఉందని తెలుపగా ఈ సమస్యలన్నీ త్వరగా పరిష్కరించాలని రామకృష్ణ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ ఏ డిఈ రాజేశ్వర్, డిఈ నాగరాజు, ఏ డి ఈ శ్రీనివాసరావు ఇంజనీర్లు అనిల్ ,సంజీవ్, రాజ్ కిరణ్ సబ్ ఇంజనీర్లు విష్ణు కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## వి డి సి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఎన్నిక..



సోన్, మే 12(ప్రజా జ్యోతి):సోన్ మండలంలోని న్యూ బొప్పారం గ్రామంలో మంగళ వారం వీడిసి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. వీడీసీ చైర్మన్ క్యాషియర్ లోలంసాగర్ రైటర్ బద్దం నవీన్ రెడ్డి, ఎన్నిక అయ్యారు. సభ్యులుగా దేశెట్టి నవీన్, గదేపెల్లి చిన్నారెడ్డి, సిర్గపురం రవి, తమ్మళ్ల రాజు, ఆది సాగర్, దావా లక్ష్మయ్య, కలిగోట్ హరీష్, దేశెట్టి గంగయ్య, శ్రీనివాస్ తదితరులు ఎన్నిక అయ్యారు.

# సింగరేణి భవన్‌లో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ తో సమావేశం

### కార్మికుల సమస్యల పరిష్కారంపై యాజమాన్యం కీలక హామీలు



**మంచిర్యాల, 12,మే (ప్రజా జ్యోతి):**హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నాయకులతో డైరెక్టర్ (పర్సనల్) గౌతమ్ పొట్రు ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన సమావేశంలో కార్మికుల సమస్యల పరిష్కారంపై యాజమాన్యం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ సమావేశంలో గుర్తింపు సంఘం ప్రధాన నాయకులు కార్మికులకు సంబంధించిన అనేక పెండింగ్ సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లగా, యాజమాన్యం సానుకూలంగా స్పందించి పలు హామీలు ఇచ్చింది. మెడికల్ బోర్డును ఒక నెలలోపు ఏర్పాటు చేస్తామని, సొంత ఇంటి పథకంపై వచ్చే స్ట్రక్చర్ మీటింగ్‌లో చర్చించి అమలు విధానాలు ఖరారు చేస్తామని, పెర్క్స్‌పై ట్యాక్స్ సమస్యను కూడా అదే సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అలాగే కార్మికులు క్వార్టర్లు ఖాళీ చేసిన వెంటనే క్వార్టర్ వెకేషన్ సర్టిఫికేట్ జారీ చేస్తామని, పెండింగ్‌లో ఉన్న 337 మందికి పైగా డిపెండెంట్‌లకు ఉద్యోగాలు కల్పిస్తామని, గనులపై డిపెండెంట్ ఉద్యోగాల దరఖాస్తులను కేసు వారీగా పరిశీలించి నిర్ణయం తీసుకుంటామన్నారు. అనారోగ్యంతో ఆసుపత్రులకు వెళ్లిన కార్మికుల వైద్య బిల్లులను పరిష్కరిస్తామని, మూడు సంవత్సరాల నిబంధనకు సంబంధం లేకుండా ఖాళీలు ఉన్నచోట వెంటనే ట్రాన్స్‌ఫర్లు చేస్తామని, మారుపేర్ల సమస్యను ప్రభుత్వ స్థాయిలో చర్చించి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని, అండర్‌గ్రౌండ్ అలవెన్స్ కట్టింగ్ సమస్యను కూడా పరిష్కరిస్తామని, డిస్మిస్ అయిన ఇతర కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని, ఆసుపత్రుల్లో ఆధార్ వివరాలు మారిన వారికి సెల్ఫ్ డిక్లరేషన్ ఆధారంగా చికిత్స అందిస్తామని, ఓవర్‌మన్‌లకు పెండింగ్ ప్రమోషన్లు మంజూరు చేస్తామని యాజమాన్యం హామీ లను ఇచ్చింది .అన్‌ఫిట్ అయిన మైనింగ్, ట్రేడ్స్‌మెన్ కార్మికులకు తగిన సూటబుల్ ఉద్యోగాలు కల్పిస్తామని, రిటైర్డ్ కార్మికులకు నిలిపివేసిన లాభాల వాటా, దీపావళి బోనస్, పీఎల్ఆర్ చెల్లించేందుకు, గోల్డెన్ హ్యాండ్‌షేక్ లేదా వీఆర్ఎస్ వంటి విధానాలను అమలు చేయబోమని డైరెక్టర్ స్పష్టం చేశారు. జనరల్ సమ్మెలో పాల్గొన్న కాంట్రాక్టు కార్మికులపై విధించిన పీనల్ వేజ్ కట్టింగ్‌ను నిలిపివేస్తామని తెలిపారు. అదనంగా మిగిలిన కీలక సమస్యలను త్వరలో సీఎండీ మరియు డైరెక్టర్ (పర్సనల్) స్థాయిలో జరిగే స్ట్రక్చర్ మీటింగ్‌లో చర్చించి పరిష్కరిస్తామని యాజమాన్యం హామీ ఇచ్చినట్లు ,కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని నాయకులు వివరాలను తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి సారయ్య తదితరులు

# సుప్రీంకోర్టు ఆదేశాలు, శబ్దకాలుష్య నియంత్రణ నిబంధనాల ప్రకారం

జిల్లాలో అధిక శబ్దంతో సౌండ్ సిస్టంలు,డీజేలు వినియోగించడం నిషేధం

రాత్రి 10 గంటల తర్వాత శబ్ద కాలుష్యం కలిగించే, మైక్ బాక్సులు,పెట్టి నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు:

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితిక పంత్:



**మే 12, సిర్పూర్ టి నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో డీజే సిస్టమ్‌ల వినియోగం పూర్తిగా నిషేధించబడిందని జిల్లా ఎస్పీ నితిక పంత్ తెలిపారు. మైక్ బాక్సులు, సౌండ్ సిస్టంల అనుమతి కొరకు స్థానిక ఎస్.డి.పి.ఓ కార్యాలయం నుండి ముందస్తుగా అనుమతి పొందాలని అన్నారు. అదేవిధంగా రాత్రి 10 గంటల తర్వాత శబ్ద కాలుష్యం కలిగించే మైక్ బాక్సులు, లౌడ్ స్పీకర్లు, భారీ సౌండ్ సిస్టమ్‌ల వినియోగానికి కూడా అనుమతి లేదని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాలు,శబ్ద కాలుష్య నియంత్రణ నిబంధనల ప్రకారం ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా అధిక శబ్దంతో సౌండ్ సిస్టమ్‌లు వినియోగిం చడం నిషేధించబడిందని తెలిపారు. వివాహాలు, శుభకార్యాలు, ఊరేగింపులు,ఇతర కార్యక్రమాల సమయంలో నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు పరికరాలను స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నిబంధనలు ఉల్లంఘించే వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ నీతిక పంత్ ఆదేశించారు. ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని అన్నారు. ఎక్కడైనా నిబంధనలకు విరుద్ధంగా డీజేలు లేదా అధిక శబ్దంతో మైక్ బాక్సులు వినియోగిస్తున్నట్లు గమనిస్తే స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.

# అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న రౌతు సంకేపల్లి

**సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ -ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారి మంద మకరందు**

**ఆసిఫాబాద్ మే 12 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లా పరిధిలోని రౌతు సంకేపల్లి గ్రామం గత 8 నెలలుగా రాష్ట్ర గవర్నర్ మార్గదర్శకత్వం లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ -ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారి మంద మకరందు అన్నారు. మంగళవారం ప్రాజెక్టు అధికారి రౌతు సంకేపల్లి గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి కట్టుబడి పని చేస్తుందని, ఈ క్రమంలో గ్రామస్తుల వినతి మేరకు రాష్ట్ర గవర్నర్ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలపై మార్గదర్శకం చేశారని తెలిపారు. భూమి, పట్టాలు, త్రాగునీరు, రహదారులు, వ్యవసాయానికి సంబంధించిన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంలో గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలోని అటవీ భూములపై హక్కులు కలిగి ఉన్న రైతులు మరణించిన సందర్భాలలో వారి కుటుంబ సభ్యుల పేర్లకు ఆ పట్టాలను మ్యూటేషన్ చేసి వారసత్వ హక్కులు కల్పించాలని, సంవత్సరాలుగా ప్రభుత్వ భూములలో సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న పేద, గిరిజన కుటుంబాలకు నిబంధనల ప్రకారం భూ పట్టాలు మంజూరు చేసి శాశ్వత హక్కులు కల్పించాలని, అటవీ భూములపై పట్టాలు ఉన్నప్పటికీ, అటవీ శాఖ అధికారుల ఆంక్షల వల్ల రైతులు వ్యవసాయ పనులు చేసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతులు తమ భూములలో స్వేచ్ఛగా సాగు చేసుకునేలా సంబంధిత అధికారులకు తగిన



ఆదేశాలు జారీ చేయాలని కోరారు. గ్రామంలోని మౌలిక సదుపాయాల సమస్యలను అధికారి దృష్టికి తీసుకువస్తూ కొలం గూడ ప్రాంతంలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, పరిష్కరించాలని కోరారు. గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణాన్ని చేపట్టి రాకపోకలు సులభతరం చేయాలని, వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించాలని కోరారు. గ్రామాభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి పూర్తి సహకారం అందిస్తామని గ్రామ పెద్దలు తెలిపారు. గ్రామ ప్రజల సమస్యలను రాష్ట్ర గవర్నర్ గారు ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకుని తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం రెబ్బెన మండలం గోలేటి గ్రామంలోని కొలం గూడ మల్టీపర్పస్ సెంటర్‌ను సందర్శించి సౌకర్యాలు, నిర్వహణ, ప్రజలకు అందుతున్న సేవల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను స్వయంగా తెలుసుకుని త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## జనాభా లెక్కల సేకరణ సర్వేకు ప్రజలు సహకరించాలి

**మున్సిపల్ చైర్పర్సన్ అంకం మౌనిక మహేందర్**



**ఖానాపూర్ మే 12 (ప్రజా జ్యోతి)** మొదటి విడత జనాభా లెక్కల సేకరణ ప్రక్రియకు ప్రజలు సహకరించాలని నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ చైర్పర్సన్ అంకం మౌనిక మహేందర్లు అన్నారు. కార్యక్రమంలో భాగంగా మంగళవారంతమ నివాస గృహానికి జనాభా లెక్కల సర్వేకు వచ్చిన అధికారులకు వివరాలను మున్సిపల్ చైర్మన్ అంకం మౌనిక మహేందర్ దంపతులు క్లుప్తంగా అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడత జనాభా లెక్కల సేకరణ ప్రక్రియకు మన ఇంటిలోకి వచ్చే అధికారులకు ప్రజలు ప్రతి ఒక్కరు సహకరించి వాళ్ళు అడిగిన వివరాలను తెలియజేసి జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను విజయవంతం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో జనాభా లెక్కల సర్వే అధికారి భుక్య గోవింద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## దహెగాం, లగ్గం, చంద్ర పెల్లి, సిర్పూర్(టి) కేంద్రాలకు ఎక్కువ ధాన్యం వస్తున్నాయి

**హమాలీల తూకం యంత్రాలు పెంచు తున్నాం, గోనె సంచులు, గోదాములు, వాహనాల కొరత లేదు**

**స్థానికంగా ఉన్నవి వినియోగించుకోవాలి, ప్రతి కేంద్రాన్ని అధికారులు తనిఖీ చేసి నివేదికలు ఇవ్వాలని ఆదేశం:బిబి**

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె. హరిత:బిబి**

**రైతు సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలుగ వద్దు కలెక్టర్ ల వీడియో కాన్ఫరెన్స్ లో స్పష్టం చేసిన చీఫ్ మినిస్టర్ రేవంత్ రెడ్డి:**



**మే 12 సిర్పూర్ (టి) నియోజకవర్గం ప్రతినిధి ప్రజాజ్యోతి:** రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్షించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని, కొనుగోలు వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొని 48 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ చేయాలన్నారు. అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా టార్పాలిన్లు, ఇతర ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం కలెక్టర్ హరిత జిల్లా అధి కారులతో సమీక్షించారు. జిల్లాలో 40 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, 9 కేంద్రాల్లో కొనుగోళ్లు జరుగుతున్నాయని తెలిపారు. మొక్కజొన్న కొనుగోలుకు 3 కేంద్రాలు ఏర్పాటు చేసి 900 క్వింటాళు కొన్నామన్నారు. దహెగాం, లగ్గం, చంద్రపెల్లి, సిర్పూర్(టి) తదితర కేంద్రాలకు ఎక్కువ ధాన్యం వస్తుందని, హమాలీలు, తూకం యంత్రాలు పెంచుతున్నామని చెప్పారు. గోనె సంచులు, గోదాములు, వాహనాల కొరత లేదని, స్థానికంగా ఉన్నవి వినియోగించు కోవాలని సూచించారు. ప్రతి కేంద్రాన్ని రోజూ అధికారులు తనిఖీ చేయాలని, నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు

# ఆర్‌జీయూకేటీ బాసరలో వైభవంగా విద్యా వారోత్సవాలు

### రెండో రోజు యోగా, మానసిక ఆరోగ్యం, క్రీడలు

**బాసర మే 12 (ప్రజా జ్యోతి)** బాసరలోని రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్‌జీయూకేటీ) లో విద్యా వారోత్సవాలు రెండో రోజు వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం, పరిశోధన మరియు పారిశ్రామిక నైపుణ్యాల కలయికగా ఈ కార్యక్రమం సాగింది. యోగా మరియు క్రీడలతో ఆరోగ్యసిద్ధి ఉదయం జరిగిన యోగా శిబిరంలో అధ్యాపకులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన ఉపకులపతి ప్రొఫెసర్ ఎ. గోవర్ధన్ మాట్లాడుతూ, ఒత్తిడిని అధిగమించి ప్రశాంత జీవనం గడపడానికి ప్రతి ఒక్కరూ యోగాను నిత్యకృత్యం చేసుకోవాలని పిలుపునిచ్చారు. శిక్షకులు ఎ. విజయ్ కుమార్, నాగలక్ష్మి వివిధ ఆసనాలపై శిక్షణ ఇచ్చారు. దీనితో పాటు ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జరిగిన ఫ్రెండ్లీ క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్ పోటీలు అత్యంత ఆహ్లాదకరంగా సాగాయి. ఈ కార్యక్రమాన్ని ఎం రామకృష్ణ, శ్యాంబాబు, రవి కిరణ్ తదితరులు నిర్వహించారు.

**మానసిక ఆరోగ్యంపై అవగాహన:**

మానసిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో సాంకేతిక యుగంలో పెరుగుతున్న మానసిక సవాళ్లపై చర్చించారు. వక్త శ్రీలక్ష్మి విద్యార్థుల ఒత్తిడి, ఆందోళనలను అధిగమించే మార్గాలను వివరించారు. మెకానికల్ ఇంజనీరింగ్ అసోసియేట్ డీన్ డాక్టర్ మహేష్ "జనరేషన్-జెడ్ విద్యార్థులకు



బోధన" అనే అంశంపై ప్రసంగించారు.

**"విభాగాల వారీగా విద్యా కార్యక్రమాలు:**

**కెమికల్ ఇంజనీరింగ్:** పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాల పెంపుపై నిపుణుడు శ్రీకాంత్ కుట్ల ఆన్‌లైన్ ద్వారా అవగాహన కల్పించారు.

**మెటలర్జికల్ ఇంజనీరింగ్:** వర్చువల్ ల్యాబ్స్ అనుసంధానం, ల్యాబ్ మేనేజ్మెంట్ మరియు భద్రతా ప్రమాణాలపై సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు. పరిశోధన -- బోధన మేనేజ్మెంట్ విభాగం నుంచి డాక్టర్ తీర్థాల నాగసాయి కుమార్ 'పరిశోధనలో ప్రశ్నించే తత్వం', ఇంగ్లీష్ విభాగం నుంచి డాక్టర్ శ్రవణ్ 'పరిశోధనలో సాహిత్యం పాత్ర', తెలుగు విభాగం నుంచి డాక్టర్ రమాదేవి 'గురువు లక్షణాలు' అనే అంశాలపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎడ్యుకేషన్ వీక్ కోఆర్డినేటర్ డాక్టర్ జి. దేవరాజు, అసోసియేట్ డీన్లు శేఖర్ శీలం, డాక్టర్ విఠల్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## టీబీ రహిత గ్రామాలే లక్ష్యం: 'టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం



సొనాల, మే 12: (ప్రజాజ్యోతి) సొనాల మండలంలోని చింతల్ బోరి గ్రామంలో నిర్వహించిన ఆరోగ్య శిబిరానికి, రిమ్స్ నుండి వచ్చిన వైద్య బృందం, వైద్య సేవలు అందించారు.

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ**

గడిచిన దశాబ్దంలో టీబీ కేసుల సంఖ్య 21% తగ్గిందని. టీబీ మరణాల రేటులో 28% తగ్గుదల నమోదైందని ఇప్పటివరకు 46,000 పైగా గ్రామ పంచాయతీలు 'టీబీ రహిత' సర్టిఫికేషన్ పొందాయి అని తెలిపారు."టీబీ అనేది నయమయ్యే వ్యాధి. దగ్గు, జ్వరం వంటి లక్షణాలు రెండు వారాలకు మించి ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా పరీక్ష చేయించుకోవాలని. సామాజిక వివక్షను వీడి, రోగులకు అండగా నిలవడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని వైద్య సిబ్బంది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ప్రియాంక,సౌజన్య, శృతి, సాయి ప్రియ, అనుష మరియు ఏ.ఎన్. మ్, లు కవిత, ఉషా, రేణుక, స్నేహ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత

**మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి**




భీం పూర్, మే 12, (ప్రజా జ్యోతి) కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని ఆదిలాబాద్ వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మ న్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ జిల్లా భీం పూర్ మండలంలోని కేజీబీవీ పాఠశాలలో నిర్వహించిన "ప్ర జాపాలన -- ప్రగతి ప్రణాళిక ఎడ్యుకేషన్ వీక్" కార్యక్రమం లో ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తో కలిసి ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజరెడ్డి పాల్గొన్నారు. ఈ సం దర్భంగా కేజీబీవీ కళాశాల నూతన భవనాన్ని ప్రారంభిం చారు. అనంతరం జరిగిన కా ర్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి మా ట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశా లల్లో మౌలిక వసతులు, ఆధునిక సదుపాయాలు కల్పిస్తూ విద్యార్థుల భవిష్యత్తును బ లోపేతం చేసే దిశగా సీఎం రేవంత్ రెడ్డి నాయ కత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో కష్టపడి చదివి మంచి స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భీంపూర్ సర్పంచ్ రంజన, కప్పర్ల సర్పంచ్ అరుణ్ కుమార్, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధు లు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషకాహారంపై అవగాహన



నేరడిగొండ, మే 12 ప్రజా జ్యోతి :మండలంలోని లఖంపూర్ (జె) గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ సెడమకి సుజాత గంగాధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలకు పౌష్టికాహారం ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల్లో చిన్న పిల్లలకు, గర్భిణీలకు అందించే ఆహారం ఎంతో బలవర్ధకమైనదని, దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం చిన్నారులకు సరైన సమయంలో పౌష్టికాహారం అందించడం ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ గోదావరి, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ కుమారుడి వ్యవహారం పై బీజేపీ స్పందించాలి

**డీసీసీ అధ్యక్షులు డా,, నరేష్ జాదవ్**




ఆదిలాబాద్ బ్యూరో, మే 12, (ప్రజా జ్యోతి) దేశం కోసం, ధర్మం కోసం అం టూ పెద్ద పెద్ద మాటలు చెప్పే బీజేపీ నాయకులు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజ య్ కుమారుడు బం డి భగీరథ పై వచ్చిన ఆరోపణల విషయంలో ఎందుకు మౌనం పాటిస్తున్నారని ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షులు నరేష్ జాద వ్ ప్రశ్నించారు. బండి సంజయ్ కుమారుడు ఒక మైనర్ బాలి కను స్నేహం పేరుతో పలుమార్లు ఫామ్ హౌస్ కు రప్పించు కొని, కూల్‌డ్రింక్‌లో మత్తు పదార్థాలు కలిపి అత్యాచారా నికి పాల్పడ్డారనే ఆరోపణలు అత్యంత తీవ్రమైనవని అన్నారు. ఇలాంటి ఘటనపై బీజేపీ నాయకత్వం ఇంకా స్పందించ కపోవడం దురదృష్టకరమని విమ ర్శించారు. హిందూ బాలి కకు అన్యాయం జరిగినప్పటి కీ బీజేపీ నాయకులు మౌనం పాటించడం ఏమి సూచిస్తోం దని ప్రశ్నించి న నరేష్ జాదవ్ కంచే చేను మేసిన చందంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్‌కు మారుడు ఈ విధంగా ఆరోప ణలు ఎదుర్కొంటుండటం బాధాకరమన్నారు. ఈ వ్యవ హారంలో బండి సంజయ్ నైతి క బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.బీజేపీ పార్టీకి, కేంద్ర ప్రభుత్వానికి సమాజం పట్ల బాధ్యత ఉంటే వెంటనే బండి సంజయ్ ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయా లని కోరారు. అలాగే బండి సంజయ్‌కు నీతి, నిజాయితీ ఉంటే కేసు విచారణ పూర్తయ్యే వరకు ఎంపీ, మంత్రి పదవులకు రాజీనామా చేసి విచారణ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా సహకరించాలని సూచించారు. దేశం కోసం, ధర్మం కోసం రాజకీయా లు చేస్తున్నామని చెప్పుకునే బీజేపీ నాయకులు ఈ ఘటనలో తమ వైఖరిని స్పష్టంగా వె ల్లడించాలని నరేష్ జాదవ్ డిమాండ్ చేశారు.

## దస్తురాబాద్ మండలంలో ఎక్సైజ్ దాడులు ముగ్గురు పై కేసు నమోదు సిఐ రంగస్వామి



ఖానాపూర్ దస్తురాబాద్ )మే 12 (ప్రజా జ్యోతి) జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ ఎం.ఏ. రజాక్ ఆదేశాల మేరకు ఖానాపూర్ నియోజకవర్గంలోని దస్తురాబాద్ మండలంలోని మున్యాల్ తండా ఎర్రగుంటపల్లి గ్రామాలలో గుడుంబా స్థావరాల పై ప్రత్యేక దాడులు మంగళవారం నిర్వహించినట్లు,ఈ దాడుల్లో మొత్తం 25 లీటర్ల గుడుంబా 700 లీటర్ల బెల్లం పానకం స్వాధీనం చేసుకున్నట్లు సి.ఐ. రంగస్వామి తెలిపారు. మున్యాల్ తండాకు చెందిన దారంపోతు చందు,శిలావత్ మారోని, కిషన్ నాయక్ లపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.గుడుంబా తయారీ, నిల్వ, రవాణా విక్రయాలు చట్ట విరుద్ధమని, ఇటువంటి కార్యకలాపాలలో పాల్గొనే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోబడనున్నట్లు హెచ్చరించారు. ప్రజలు అక్రమ గుడుంబా తయారీ లేదా విక్రయాల సమాచారం ఎక్సైజ్ అధికారులకు అందించాలని సందర్భంగా కోరారు ఈ దాడుల్లో ఏసీ ఎన్ఫోర్స్ మెంట్ సి.ఐ. గంగారెడ్డి, ఎస్.ఐ. అభిషేకర్, ఎస్.ఐ. సింధు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెల్ల జొన్నల కొనుగోలులో రైతులు షెడ్యూల్ పాటించాలి

**యార్డు లో రైతులకు మధ్యాహ్న భోజనం**

**ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి**



ఆదిలాబాద్ బ్యూరో, మే 12, (ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డుకు తెల్ల జొన్న లు విక్రయానికి తీసుకువచ్చే రైతులు తప్పనిసరిగా మార్కెట్ కమిటీ రూపొందించి న షెడ్యూల్‌ను పాటించాలని మా ర్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి సూచించారు. ఈ మేరకు మార్కెట్ కమిటీ కా ర్యాల యంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా స మావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి రైతు ముందుగా కేటాయించిన షెడ్యూల్ ప్రకారమే ధాన్యాన్ని మార్కెట్ యా ర్డుకు తీసుకురావా లని తెలిపారు. సోమవారం రాత్రి దా దాపు 60 ట్రాక్టర్లలో రైతులు షెడ్యూల్ లేకుండా మార్కెట్ యార్డుకు రావడం జరిగింద న్నారు. అయినప్పటికీ రైతుల కు వాహనాల చార్జీలు భారం కాకూడదనే ఉద్దేశంతో తాను అర్ధరాత్రి వరకు మార్కెట్ యా ర్డులో ఉండి కొనుగోలు ప్రక్రి యను కొనసాగించి నట్లు చె ప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొను గోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు షెడ్యూల్ విధానం అమలు చేస్తున్నామని తెలిపారు. ఇకపై షెడ్యూల్‌కు విరుద్ధంగా ధాన్యం తీసుకువస్తే కొ నుగోలు చేయడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. మార్కెట్ యార్డుకు వచ్చే రైతులకు మ ధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపడు తున్నామని, ఇందుకోసం ఇస్కాన్ సంస్థతో పాటు దాతల సహకారం కోరినట్లు పేర్కొన్నారు. రైతులు మార్కెట్ కమిటీ సిబ్బందికి సహకరించి కొను గోలు ప్రక్రియను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌తో పాటు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## "వారాహి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహజ పానీయాల పై అవగాహన



**ఆదిలాబాద్ టౌన్, మే 12, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా స్థానిక నే తాజీ చౌక్‌లో లేబర్ అడ్డాలో వారాహి హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహజ పానీయాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం మార్కెట్లో లభిస్తున్న కూల్ డ్రింక్స్, కెమికల్ పానీ యాలు ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతున్న నేపథ్యంలో ప్రజలు సంప్రదాయ సహజ పానీయాల ను వినియోగించాలని కార్యక్రమంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సుమారు 400 మంది పైచిలుకు కార్మికులకు చల్లటి మజ్జిగను పంపిణీ చేశా రు. మజ్జిగ, కొబ్బరి నీరు, నిమ్మరసం, చెరకు రసం, రాగి జావ వంటి సహజ పానీ యాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని నిర్వాహకులు తెలిపారు. అలాగే స్వదేశీ ఉత్పత్తులను వినియోగించడం ద్వారా రైతులు, చిన్న వ్యాపారులు, స్థా నిక ఉత్పత్తి దారులకు మద్ద తు లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్స్ సాయి తేజ (లోకల్ చంటి), అక్షయ్ (లడ్డు), చందా విటల్ (టీచర్), ఫౌండేషన్ ఫౌండర్ రామగిరి శిరీష్ పాల్గొన్నారు. సభ్యులు సాయి ప్రసాద్, మహేష్, కిరణ్, నీరజ్, సాయి చరణ్ తదితరులు పాల్గొని కార్యక్ర మాన్ని విజయవంతం చేశారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలను ఈ వేసవిలో మరిన్ని ప్రాంతాల్లో నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

## ఆదివాసీల ఆత్మీయతకు నిద ర్శనం

**నిరుపేద కుటుంబానికి అండగా మెడిగూడ గ్రామ పెద్దలు**

**నేటి సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న గోండు బిడ్డల ఐ క్యత**



**ఇచ్చోడ, మే 12, (ప్రజా జ్యోతి)** రక్త సంబంధీకులే ముఖం చా టేస్తున్న ఈ రోజుల్లో, మేమున్నామంటూ తోటివారికి అండగా నిలిచి ఆదివాసీలు తమ ప్రత్యేకతను చాటుకున్నారు. కుంరం వంశీయుల ఆత్మీయత, ఆదివాసీ సంస్కృతిలో భాగమైన "మహలక్ష్మి కి సహాయం" అనే ఆలోచనను చాటు తూ మెడిగూడ గ్రామస్థులు హృదయాన్ని హత్తుకునే ఉ దంతాన్ని ఆవిష్కరించారు. మెడిగూడ గ్రామానికి చెందిన దివంగత కుంరం గంగారాం- సుమిత్ర బాయి దంపతుల కుమార్తె కుంరం సునీత వివాహ మహోత్సవ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని, ఆ కుటుం బానికి అండగా నిలవాలని గ్రా మ పెద్దలు నిర్ణయించారు. ఇందులో భాగంగా, కుంరం కోటేశ్ అన్న సారథ్యంలో గ్రామ పెద్ద లందరూ కలిసి రూ. 23,500 నగదును పెళ్లి కానుకగా అంద జేశారు. ప్రేమను పంచే సం స్కృతి, ఆప్యాయతలే వీరి ఆస్తులు. తమ గూడెంలో ఏ శు భకార్యం జరిగినా అది ఇంటి పనే అని భావించే ఆదివాసీ సంస్కృతికి ఈ సంఘటన అద్దం పడుతోంది. ఆర్థిక సహా యం కంటే మిన్నగా, నువ్వు ఒంటరివి కాదు.. నీ వెనుక గూడెం ఉంది, అని భరోసా ఇ స్తూ వారు చూపిన ఈ ప్రేమ, ఆదివాసీల మధ్య ఉండే విడదీయరాని అనుబంధాన్ని గుర్తు చేస్తోంది. కష్టాన్నైనా, సుఖాన్నైనా సమానంగా పంచు కునే ఆదివాసీ జీవనశైలిలోని గొప్పతనం ఈ చిన్న సహా యంలో నిగూఢమై ఉంది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ఒకరిపై ఒకరు కలిగి ఉన్న ప్రేమ, పూర్వీకుల నుండి వస్తున్న సం ప్రదాయా లను కాపాడుకోవడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ ఉ దారతను చూసి గ్రామస్తులు, మిగతా సమాజ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెమెడియల్ క్లాసెస్ ముగింపు కార్యక్రమం



**దిలావర్ పూర్ , మే 12 ,( ప్రజాజ్యోతి ).**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" విద్యా వారోత్సవాలలో భాగంగా మంగళ వారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెమెడియల్ క్లాసెస్ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పి. సుదర్శన్ మాట్లాడుతూ, విద్యార్థులు పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. గత వార్షిక పరీక్షల్లో జరిగిన తప్పులను పునరావృతం చేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గత 15 రోజులుగా అధ్యాపకులు వివరించిన ముఖ్యమైన పాఠ్యాంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎంసీ రామారావు, అధ్యాపకులు జైపాల్, సాయన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హైవేపై సోలార్ వెలుగులు

**-ప్రమాదాల నివారణకు అధికారుల చర్యలు**



**నేరడిగొండ మే 12 (ప్రజాజ్యోతి):** జాతీయ రహదారి 44పై ప్రయాణించే వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా కుప్టి గఢ్ ప్రాంతంలో తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు, ప్రభుత్వ ఆదేశాల మేరకు నేషనల్ హైవే అధికారులు సోలార్ స్ట్రీట్ లైట్లను ఏర్పాటు చేశారు. గత కొంతకాలంగా ఈ ప్రాంతంలో రాత్రి వేళల్లో సరైన వెలుతురు లేక టూ వీలర్, ఫోర్ వీలర్ వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. చీకటి కారణంగా మలుపులు సరిగా కనిపించక ప్రమాదాలు సంభవిస్తున్నాయని ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో యుద్ధప్రాతిపదికన అత్యాధునిక సోలార్ లైట్లను అమర్చారు. రాత్రి సమయాల్లో వెలుతురు స్పష్టంగా ఉండటంతో ఇప్పుడు ప్రయాణం సురక్షితంగా మారిందని స్థానికులు మరియు వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాల నివారణకు ప్రభుత్వం మరియు హైవే అధికారులు తీసుకున్న ఈ చొరవపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

# ఓటమి విజయానికి తొలిమెట్టు

**పదవ తరగతి విద్యార్థులకు అభ్యసన మెరుగుదలం**

**తరగ తులను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా**





**ఆదిలాబాద్ బ్యూరో, మే 12, (ప్రజా జ్యోతి)** ఓటమి అనేది విజయానికి ఒ క సోపానం వంటిదని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని భుక్తాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (గెజిటెడ్ నెంబర్-1)లో పదవ త రగతి సప్లిమెంటరీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల కోసం అభ్యసన మెరుగుదల తరగతులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇంచార్జి జిల్లా విద్యాశాఖ అధికారి రా జేశ్వర్ తో కలిసి ఆయన ము ఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా క లెక్టర్ విద్యార్థులతో మాట్లాడు తూ ఓటమి అనేది విజయాని కి ఒక సోపానం వంటిదని, ప రీక్షల్లో అనుతీర్ణులు అయినం దుకు ఎవరూ నిరాశ చెందవ ద్దని ధైర్యం చెప్పారు. పరీక్ష అనేది ఒక నిరంతర ప్రక్రియ అని, ఆత్మవిశ్వాసంతో ముంద డుగు వేయాలని సూచించారు. తన వ్యక్తిగత అనుభవా న్ని విద్యార్థులతో పంచుకుంటూ, తాను కూడా మొదటి ప్ర యత్నంలో సివిల్ సర్వీసెస్ పరీక్షలో విజయం సాధించలేదని గుర్తు చేసుకున్నారు. ఓట మికి గల కారణాలను విశ్లేషించుకుని, పట్టుదలతో మళ్ళీ చదివి ఇండియన్ రైల్వే అకౌంట్స్ సర్వీస్ సాధించానని, ఆపై మరింత స్ఫూర్తితో ఐ.ఏ.ఎస్ లక్ష్యాన్ని చేరుకున్నానని వివ రించారు. విద్యార్థులు కూడా ఎందుకు ఫెయిల్ అయ్యామో ఆలోచించి, లోపాలను సరిది ద్దుకుని కష్టపడితే ఖచ్చితంగా విజయం సాధిస్తారని భరోసా ఇచ్చారు. ఈ ప్రత్యేక తరగతు లకు విద్యార్థులంతా క్రమం త ప్పకుండా హాజరుకావాలని, క్రమశిక్షణతో చదవాలని సూ చించారు. ఏదైనా అంశం అర్థం కాకపోతే సంకోచించకుండా ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని, అవసరమై తే తరగతుల సమయాన్ని పెంచమని కోరవచ్చని తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం డిజిటల్ క్లాసులు, స్నాక్స్ వం టి ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొంటూ, సానుకూల దృక్ప థంతో సప్లిమెంటరీ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధిం చాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు నీలాదేవి, ఏంఈఓ సో మయ్య, డీసీఈబీ సెక్రటరీ గ జేందర్, ఏఏంఓలు లక్ష్మణ్, అజయ్, విద్యార్థులు, తదిత రులు పాల్గొన్నారు.

## వధువు పెళ్లికి ఆర్థిక సాయం అందజేత



**బజార్హత్నూర్ 12, (ప్రజా జ్యోతి)** బజార్హత్నూర్ మండల కేంద్రం లోని సొలెగూడ(టెంబి) గ్రామపంచాయతి బజాహత్నూర్ మండ ల్లో నందు శ్రీ సిడం గం బా అనుసూయ /కీ శే వెంకట్ రావు వధువు ఛీ ల సౌ "సిడం జ్యోతివరి ఊరు గ్రామ పటేల్, దేవరి, మహాజన్లు మరియు గ్రామస్తులు, అందరు కలిసి, మన గ్రమనికి చెందిన వధువు పెళ్లికి ఆర్థిక సహాయం చేసి అండగా నిలవాలని గ్రామ పెద్దలు అలాగే గ్రామస్తులు కట్నం కానుకలు నిషేదిస్తూ నిర్ణయం తీసుకోవడం జరిగింది. గ్రాములో మొత్తం కలిపి 50కుటుంబాలు కలవు. ప్రతి కుటుంబానికి రూపాయలు 200/- చొప్పున జామచేసి ప్రతి సంవత్సరం ఆర్థిక సహాయం చేయడం జరుగుతుంది. గ్రామ ప్రజలు ఆర్థిక సహాయం కిందా వరుదు కి మంగళవారం రోజున రూపాయలు మొత్తం 10000/- అందజేశారు.

## గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**కొమరం భీం ఆశయాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిగా నిలవాలి**
**మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి**



**భీం పూర్ , మే 12, (ప్రజా జ్యోతి)** గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని,కొమరం భీం ఆశయాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలవాలని ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలం గోన గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యా లయ భవనంతో పాటు కొమ రం భీం విగ్రహాన్ని ఘనంగా ఆ విష్కరించారు. ఈ కార్యక్రమా నికి ఎంపీ గోడం నగేష్, ఎమ్మె ల్యే అనిల్ జాదవ్, ఆదిలాబా ద్ వ్యవసాయ మార్కెట్ కమి టీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ అడ్డి బోజారెడ్డి హాజరయ్యా రు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందు కు గ్రామ పంచాయతీ కార్యాలయాలు కీలకంగా పనిచేస్తాయని పేర్కొన్నారు. అలాగే జల్, జంగల్, జ మీన్ కోసం పోరాడిన మహనీ యుడు కొమరం భీం ఆశయాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిగా నిలవాలని అన్నారు. ఆదివాసీ గిరిజనుల హక్కులు, ఆత్మగౌ రవం కోసం ఆయన చేసిన పో రాటాన్ని యువత గుర్తుంచు కొని ఆయన ఆశయ సాధన కోసం పని చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తన్వీర్ హైమద్, గ్రామ సర్పంచ్ మడావి కమలాబాయి, ఉప సర్పంచ్ ఎండి ముశ్రాన్ హై మద్, స్థానిక ప్రజాప్రతి నిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం కల్పిస్తున్న గొప్ప అవకాశాలను గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలి

**బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**
**రూ. 230 లక్షలతో నిర్మించిన కే జీబీవీ నూతన అదనపు త రగతి గదులకు ప్రారంభోత్సవం**



**భీంపూర్, మే 12, (ప్రజా జ్యోతి)** ప్రభుత్వం కల్పిస్తున్న గొప్ప అవకాశాలను మారుమూల గ్రామీణ ప్రాంతాల గిరిజనులు సద్వినియోగం చేసుకొని అభి వృద్ధి చెందాలని బోథ్ ఎమ్మె ల్యే అనిల్ జాదవ్ పిలుపు నిచ్చారు. భీంపూర్ మండల కేంద్రంలో గిరిజన విద్యార్థుల విద్యా అభివృద్ధి కొరకు నూతనంగా రూ. 230 లక్షలతో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో నిర్మించిన అదనపు తరగతి గదులను ము ఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయిఎంపి గోడం నగేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లా డుతూ పేద గిరిజనుల విద్యా భివృద్ధికి ప్రభుత్వాలు కల్పిస్తున్న గొప్ప అవకాశాలను సద్వి నియోగం చేసుకోవాలని అన్నారు. తాను చదివే రోజుల్లో పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేక పోయేవని కానీ నేటి ప్రభు త్వాలు పేద గిరిజన విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తు న్నారని అన్నారు. ఈ కార్యక్ర మంలో అడిషనల్ కలెక్టర్, పాఠశాల ఉపాధ్యాయులు, ఆయా మండలాల నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన చై ర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి



**తాంసి, మే 12, (ప్రజా జ్యోతి)** తాంసి మండల కేంద్రంలోని తెల్ల జొన్నల కొనుగోలు కేంద్రా న్ని ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భం గా రైతులతో మాట్లాడి జొన్న లతో పాటు ఇతర ఏ పంటలు సాగు చేశారో అడిగి తెలుసు కున్నారు. ఈ ఏడాది పంట ది గుబడి ఎలా ఉందని, ఇటీవల కురిసిన అకాల వర్షాల ప్రభా వం ఏమైనా ఉందా అని రైతులను ప్రశ్నించారు. అనంతరం రైతులు షెడ్యూల్ ప్రకారం ధాన్యాన్ని మార్కెట్ యార్డుకు తీసుకురావాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తనను సంప్రదించాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జొన్న కొనుగోళ్ల చేపట్టాలని మార్కెట్ సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మా ర్కెట్ కమిటీ సభ్యులు, పలు వురు నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## టీలా కార్యక్రమానికి హాజరయిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్




**సోనాల, మే 12: ( ప్రజాజ్యోతి )** సోనాల మండలంలోని దేవుల్ నాయక్ తాండ సర్పంచ్ బాబులాల్ కుమారుడి టీలా కార్యక్రమం వారి స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఇట్టి శుభ కార్యానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాథోడ్ భగవాన్ దాస్, రాథోడ్ బాబులాల్, సుధీర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా కొరకు సర్కిల్ విద్యుత్ వ్యవస్థ బలోపేతం పనులు వేగవంతం

**సర్కిల్ పరిధిలోని గ్రామాల్లో సింగిల్ ఫేజ్ ఏబి ఏర్పాటు,ఎక్కడైనా అంతరాయం ఏర్పడితే:**
**లైన్ మొత్తం నింపకుండా సింగిల్ ఫేజ్ ట్రాన్స్ ఫార్మర్ వద్దే సరఫరా నిలిపివేత:**
**సుప్రింటెండెంట్ ఇంజనీర్ (ఎస్.ఈ) ఉత్తమ్ జాదే:**



**మే 12, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సర్కిల్ లో విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన,నిరంతరాయ విద్యుత్ సరఫరా అంది చేందుకు విద్యుత్ వ్యవస్థ బలోపేత పనులు వేగ వంతంగా కొనసాగు తున్నాయని సూపరింటెం డింగ్ ఇంజనీర్ ఉత్తమ్ జాదే తెలిపారు. సర్కిల్ పరిధిలోని గ్రామాల్లో సింగిల్ ఫేజ్ ఏబీ స్విచ్‌లు ఏర్పాటు చేశామని, దీంతో ఎక్కడైనా అంతరాయం ఏర్పడితే లైన్ మొత్తం నిలపకుండా కేవలం సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్ వద్దే సరఫరా నిలిపి వేస్తామని వివరించారు. త్రిఫేజ్ లైన్లలోనూ ఏబీ స్విచ్‌లు ఏర్పాటు చేశా మన్నారు. దీనివల్ల అంతరాయం ఒకే పరిధికి పరిమితమవుతుందని, గ్రామాలతో పాటు పట్టణ ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయాలు గణనీ యంగా తగ్గాయని పేర్కొన్నారు. సాంకేతిక లోపాలు, చెట్ల కొమ్మలు, వర్షాలు, గాలులతో ఏర్పడే అంతరాయాలను తక్షణ మే గుర్తించి,సమస్య ఉన్న ప్రాంతానికే సరఫరా నిలిపి మిగతా చోట్ల నిరాటంకం గా విద్యుత్ అందిస్తున్నా మని తెలిపారు. ట్రిప్పింగ్ సమస్యలు తగ్గి విద్యుత్ నాణ్యత మెరుగు పడిందని సిబ్బంది భద్రత కూడా పెరిగిందని వివరించారు. విద్యుత్ సమస్యలపై వినియోగ దారులు టోల్ ఫ్రీ నంబర్ 1912 కు సంప్రదించా లని ఎస్ఈ కోరారు

# నీట్-2026 పేపర్ లీకేజీ విద్యార్థుల భవిష్యత్తుపై దాడి

బాధ్యులపై కఠిన చర్యలు తీ సుకోవాలి
--ఎన్టీఏ ను పూర్తి గా ప్రక్షాళన చేయాలి
ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మెస్రం భాస్కర్



**ఆదిలాబాద్ బ్యూరో,మే 12, (ప్రజా జ్యోతి)** నీట్ 2026 పేపర్ లీకేజీ వి ద్యార్థుల భవిష్యత్తు పై ఒక దాడి అని, లీకేజీ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఎన్టీఏ ను పూర్తిగా ప్రక్షాళన చే యాలని ఏ ఐ వై ఎఫ్ జిల్లా కా ర్యదర్శి మెస్రం భాస్కర్ డి మాండ్ చేశారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఎ ఐ వై ఎఫ్ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమా వేశం ఏర్పాటు చేశారు. దేశ వ్యాప్తంగా కోట్లాది విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే నీట్ –2026 పరీక్షల్లో జరిగిన పేపర్ లీకేజీ ఘటన అత్యంత దారుణ మైనదని , ఆందోళన కర మైనదని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా సమితి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోందన్నారు. రాజ స్థాన్‌లోని సికర్ ప్రాంతం నుంచి ఈ లీక్ నెట్ వర్క్ బయట పడినట్లు సమాచారం వచ్చిందని, వాట్సాప్ టెలిగ్రామ్ ద్వారా ప్రచారం అయ్యాయని, తర్వాత అసలు ప్రశ్నాపత్రం తో వాటిలో 100కు పైగా ప్రశ్నలు మ్యాచ్ అయ్యాయని ఆరోపణలు వచ్చాయని, పరీ క్షలను సరిగ్గా నిర్వ హించలేని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీ ఏ) ను ప్రక్షాళన చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మెస్రం భాస్కర్ మా ట్లాడుతూ దేశంలో ఇప్పటికే నిరుద్యోగం, కార్పొరేట్ విద్యా వ్యవస్థ, కోచింగ్ మాఫియా భారంతో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులపై ఇది మరో మోసపూరిత దాడి అని అన్నారు. పరీక్షకు ముందు ప్రశ్నాపత్రం బయటకు రావడం, అనేక ప్రశ్నలు అసలు పరీక్షతో సరిపోవడం, తదనంతరం పరీ క్ష రద్దు వరకు వెళ్లడం దేశ పరీ క్షా వ్యవస్థ పూర్తిగా వైఫల్యా నికి గురైందని స్పష్టం చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) విద్యార్థుల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయాయన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు రాత్రింబ వళ్లు కష్టపడి చదివి పరీక్షలు రాస్తుంటే, డబ్బు, అవినీతి, కోచింగ్ మాఫియా, రాజకీయ సంబంధాల ఆధారంగా కొంద రికి ప్రశ్నాపత్రాలు చేరడం అత్యంత ప్రమాదకర పరిస్థితి అని ధ్వజమెత్తారు. ఇది కేవలం పేపర్ లీక్ కాదని, విద్యార్థుల భవిష్యత్తును అమ్ముకునే విద్యా మాఫియా కుట్ర అని అన్నారు. నీట్ –2026 పేపర్ లీకే జీపై సిట్టింగ్ సుప్రీంకోర్టు న్యా యమూర్తి పర్యవేక్షణలో సమగ్ర విచారణ జరపాలని, లీకేజీకి పాల్పడిన మాఫియా, అధి కారులు, మధ్యవర్తులు, సంబంధిత సంస్థలపై కఠిన క్రిమి నల్ చర్యలు తీసుకోవాలని, ఎన్టీఏ లో జరుగుతున్న అవి నీతి, నిర్లక్ష్యం, ప్రైవేటీకరణ ధోరణులపై పూర్తిస్థాయి ప్రక్షా ళన చేపట్టాలని, విద్యార్థుల మానసిక వేదన, ఆర్థిక నష్టా నికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, భవిష్యత్తులో జాతీయ స్థాయి పరీక్షలను పా రదర్శకంగా నిర్వహించేలా బలమైన భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేయాలని, కోచింగ్ కార్పొరేట్ మాఫియాపై కేంద్ర ప్రభుత్వం కఠిన నియంత్రణ లు విధించాలని, దేశ విద్యా ర్థులు,యువత భవిష్యత్తుతో చెల గాటమాడుతున్న పాల కుల వైఖరిని ఏఐవైఎఫ్ తీవ్రం గా ఖండి స్తోందన్నారు . విద్య ను వ్యాపారంగా మార్చి, పరీక్ష లను అవినీతి కేంద్రాలుగా మార్చే విధానాలకు వ్యతిరేకం గా విద్యార్థి–యువజన ఉద్య మాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయ కులు,బాన్సడే సచిన్, యముల వెంకటేష్, ఇర్ఫాన్, వేణు, రవి, మాడవి దిగంబార్, తదితరులు పాల్గొన్నారు.

# జున్ను మొక్కజొన్న కొనుగోలు అత్యంత ప్రాధాన్యతతో నిర్వ హించాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా
జొన్న, మొక్కజొన్న కొనుగోళ్ల పై జిల్లా కలెక్టర్ రాజర్షి షా స మీక్ష



**ఆదిలాబాద్ బ్యూరో, మే 12, (ప్రజా జ్యోతి)** జిల్లాలో జొన్న, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం జిల్లా స్థాయి అధికారులతో ఆ యన గూగుల్ మీట్ నిర్వహించి పలు ఆదేశాలు జారీ చేశా రు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు కేం ద్రాల వద్ద రైతులకు ఎటువం టి అసౌకర్యం కలగకూడదని,. ముఖ్యంగా పీఏసీఎస్ కార్యద ర్శులు, సెంటర్ ఇన్‌చార్జీలు క్షే త్రస్థాయిలో అప్రమత్తంగా ఉం డి, ధాన్యం సేకరణ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని ఆ దేశించారు. సేకరించిన పంట ను మిల్లులకు లేదా గోదాము లకు తరలించే విషయంలో ర వాణా శాఖ అధికారులు ప్ర త్యేక శ్రద్ధ వహించాలని తెలి పారు. జిల్లా రవాణా అధికారి, ఎంవీఐలు సమన్వయం చేసు కుంటూ తగినన్ని వాహనాలను అందుబాటులో ఉంచాలని, ఎక్కడా లోడింగ్ జాప్యం జరగకుండా చూడాలని ఆదే శించారు. పిన్ పాయింట్ అధి కారులు, ఎంపీడీఓలు, మండల వ్యవసాయ అధికారులని రంత రం కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ రైతులకు ఎదుర య్యే సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. రైతు లకు సకాలంలో చెల్లింపులు అందేలా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందులో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చిత్రా,పాల్గొన్నారు.

# బక్రీద్ సందర్భంగా ఏర్పాటు చేసిన లక్ష్మీపూర్ చెక్‌పోస్ట్‌ను పరిశీలించిన జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజన్ ఐపీఎస్

అక్రమ పశువుల రవాణాను పూర్తిగా అడ్డుకోవాలి
ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి
24 గంటలు అప్రమత్తంగా విధులు నిర్వహించాలి



**ఆదిలాబాద్ బ్యూరో, మే 12, (ప్రజా జ్యోతి)** బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో ఏడు చెక్‌పోస్ట్‌లని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తలమడుగు మండ లంలోని లక్ష్మీపూర్ లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మంగళవారం పరిశీలించారు. ఇందులో భాగంగా తలమడుగు మండలం లక్ష్మీపూర్ చెక్ పోస్ట్‌ను సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.చెక్‌పోస్ట్ వద్దకు వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ అక్రమ పశువుల రవా ణా జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పశు వులతో తరలిస్తున్న వాహనా లకు సంబంధించిన పత్రాలను పరిశీలించాలని, అనుమానా స్పద వాహనాలపై ప్రత్యేక ని ఘా ఉంచాలని తెలిపారు. సి బ్బంది 24 గంటలు షిఫ్ట్ వి ధానంలో విధులు నిర్వహిస్తూ ఎలాంటి నిర్లక్ష్యం వహించ కుండా అప్రమత్తంగా ఉండా లని ఆదేశించారు. వాహన తనిఖీల సమయంలో అను మానాస్పదంగా పారిపోయే వాహనాల సమాచారాన్ని వెం టనే ఉన్నతాధికారులకు చేర వేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ కె ఫణిదర్, తలమడుగు ఎస్ఐ డి రాధిక, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లావ్యాప్తంగా నాకాబంది

నేరాల నియంత్రణకు వాహన తనిఖీలు
మహారాష్ట్ర సరిహద్దులు, పట్ట ణాల్లో ప్రత్యేక నిఘా
డ్రంక్ అండ్ డ్రైవ్, నంబర్ ప్లే ట్ లేని వాహనాలపై చర్యలు
అనుమానాస్పద వ్యక్తుల వేలి ముద్రల తనిఖీలు
20 పోలీస్ స్టేషన్ల పరిధిలో నాకాబంది
ప్రత్యేకంగా 25 చెక్ పోస్టుల ఏర్పాటు



**ఆదిలాబాద్ బ్యూరో, మే 12, (ప్రజా జ్యోతి)** జిల్లాలో చట్ట వ్యతిరేక కార్య కలాపాలు, అక్రమ రవాణాల ను అరికట్టేందుకు జిల్లా పోలీ సు యంత్రాంగం ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా నాకాబంది నిర్వహిం చారు. మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాలు, ప్రధానర హదారులు, పట్టణాల్లో చెక్‌పో స్టులు ఏర్పాటు చేసి వాహనా లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ, నం బర్ ప్లేట్ లేకుండా, సరైన ప త్రాలు లేకుండా వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసు కున్నారు.జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ స్వయంగా చెక్‌పో స్టులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నేరాల నియంత్ర ణకు ప్రతి ఒక్క సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, అను మానాస్పద వాహనాలపై ప్ర త్యేక నిఘా ఉంచాలని ఆదే శించా రు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నర్సుల సేవలు అమూల్యం

అంతర్జాతీయ నర్సుల దినో త్సవ వేడుకల్లో కలెక్టర్ రాజర్షి షా




**ఆదిలాబాద్ బ్యూరో, మే 12, (ప్రజా జ్యోతి)** వైద్య రంగంలో నర్సుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మంగ ళవారం స్థానిక రిమ్స్ ఆడిటో రియంలో నిర్వహించిన అంత ర్జాతీయ నర్సుల దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైద్య సేవల్లో నర్సులు చూపుతున్న అంకితభావా న్ని ఆయన ప్రత్యేకంగా అభి నందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోగుల పట్ల నర్సులు చూపే కరుణ, సేవాభావం వెలకట్టలేనివని కొనియాడారు. వైద్యులు చికి త్స అందిస్తే, నర్సులు తమ వృత్తిపట్ల ఉన్న అంకితభావం తో రోగులు త్వరగా కోలుకునే లా చేస్తారని అన్నారు. అందు కే వారిని గౌరవప్రదంగా 'సిస్ట ర్స్' అని పిలుస్తామని పేర్కొ న్నారు. రిమ్స్ ఆసుపత్రికి వ చ్చే పేద రోగులకు మెరుగైన సేవలు అందించడంలో నర్సిం గ్ సిబ్బంది ఎల్లప్పుడూ ముందుండాలని సూచించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన నర్సులను కలెక్టర్ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, డిప్యూటీ సూ పరింటెండెంట్ నరేందర్, నర్సింగ్ సూపరింటెండెంట్లు క ల్పన, రమాదేవి, ఉమ, నర్సిం గ్ సిబ్బంది, ఇతర వైద్య అధి కారులు పాల్గొన్నారు.

# 17 న హన్మకొండ లోతుడుం దెబ్బ ఐక్యత మహాసభ

ప్రతీ ఒక్కరూ పాల్గొని విజ యవంతం చేయాలి

తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్



**ఆదిలాబాద్ బ్యూరో, మే 12, (ప్రజా జ్యోతి)** ఈ నెల 17 న హన్మకొండ లో తుడుం దెబ్బ ఐక్యతా మహా సభ నిర్వహించనున్నట్లు రా ష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్ తెలిపారు. మంగళవారం ఆదిలాబాద్ రూరల్ మం డలంలోని చించుఘాట్ గ్రామంలో గ్రామ పటేల్ కుమ్ర రాజు, చించుఘాట్ సార్మేడి ఆత్రం పరుశురాం అధ్యక్షతన గ్రామ ప్రజలతో సమావేశం ని ర్వహించి వారితో కలిసి సభ కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అ తిథులుగా తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్ తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమ్ర శ్యాం రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి, వెట్టి మనోజ్ తదితరులు పాల్గొని మాట్లాడుతూ ఎస్టీ జాబితా నుండి లంబాడాలను వెంటనే తొలగించాలని భారత రాజ్యాంగంలో ఆదివాసీల కోసం పొందుపరిచిన ఆదివాసి చట్టాలు, హక్కులు అన్నీ కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉల్లంఘిస్తూ ఆదివాసులను అడవి నుండి వెళ్లగొట్టడానికి చేసే ప్రయత్నాలను విరమిం చుకోవాలని డిమాండ్ చేశా రు. స్వాతంత్రం సిద్ధించి 78 సంవత్సరాలు గడిచిన ఆది వాసీలకు ఇప్పటికీ జల్, జం గల్, జమీన్ పై పూర్తి హక్కులు కల్పించ బడ లేదని, ఆది వాసీల సంస్కృతి సంప్రదాయా లపై, ఆదివాసీ మహిళ లపై దాడి చేస్తూ రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతు న్నారని అన్నారు. దేశంలో, రాష్ట్రంలో ఉన్న అన్ని ఆదివా సీలందరూ ఏకమై ఐక్యంగా ఆ దివాసి హక్కుల అమలు కోసం ఆదివాసిల సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ కోసం జల్ జంగల్ జమీన్ పై ఆ దివాసులకు పూర్తి హక్కు క ల్పించాలని 49 జీఓ శ్వాసతం గా రద్దు చేయాలని, ఫారెస్ట్ అ ధికారులు కోర్ ఏరియా బఫర్ ఏరియా పేరుతో ఇందిరమ్మ ఇళ్లను అడుకోవడం వెంటనే ఆపి వేయాలని, 1/59, 1/63, 1/70, పీసా చట్టాలను పక డ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17న హనుమ కొండలో జరిగే తుడుం దెబ్బ ఐక్యత మహాసభ కు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని తుడుం దెబ్బ ఉద్యమ శక్తులన్నీ ఒకే గొడు గు కిందకు వచ్చి ఆదివాసి హ క్కులను పోరాడి సాధించుకో వాలని ఆదివాసీలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గోడం గణేష్ తుడుందెబ్బ రా ష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్ర శ్యామ్ రావు, రాష్ట్ర ఉపాధ్య క్షులు ఆత్రం పరుశురాం, సా ర్మేడి, కుమ్ర రాజు పటేల్,వెట్టి మనోజ్ తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి, పుష్పక్ భా స్కర్ ఆదివాసి టీచర్స్ ఫెడరే షన్ జిల్లా అధ్యక్షులు,సలాం వరుణ్ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ,ఆర్క శేషా రావు కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు,ఆత్రం గణపతి డివిజన్ అధ్యక్షులు ,వేదమ ముకుంద్ రావ్ మండల అధ్యక్షులు, మెస్రం తులసి రామ్ పటేల్ సెద్మకి రాము పటేల్ ఆయా గ్రామాల ప్రజలు పా ల్గొన్నారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ ను పదవి నుండి వెంటనే తొలగించాలి

భగీరత్ అరాచకాలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందన లేక మౌనం వెనుక మతలబు ఏంటి?

మైనర్ బాలికకు న్యాయం జరగదా? మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కోవలక్ష్మి నిప్పులు:



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోవలక్ష్మి నివాసంలో ఏర్పాటు చేసిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకు లతో కలిసి ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు కోవలక్ష్మి ఈ సందర్భంలో మాట్లాడుతూ... ?కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరత్ అరాచకాలపై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు పెదవి విప్పడం లేదు? ఒక మైనర్ బాలికకు జరిగిన అన్యాయంపై కాంగ్రెస్ నాయకుల మౌనం వెనుక మతలబు ఏంటి అని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి నిలదీశారు.ఒక ఆడపిల్లపై లైంగిక వేధింపులు జరిగితే, అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించడం శోచనీయం. బాధితురాలికి న్యాయం చేయడంలో ఈ సర్కార్ విఫలమవు తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తన కుమారుడి ఆగడాలకు నైతిక బాధ్యత వహిస్తూ బండి సంజయ్ వెంటనే రాజీనామాచేయా లని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం బండి సంజయ్ ను వెంటనే పదవి నుంచి తొలగించా లని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ?ఆధారాలతో సహా వీడియోలు బయట పడినా,నిందితు డు భగీరత్‌ను అరెస్ట్ చేయకుండా ఇంకా ఎందుకు కాలయాపన చేస్తున్నారని ప్రశ్నించారు.మొదట ఎఫ్.ఐ.ఆర్, నమోదు చేయకుండా బాధితురాలిని బెదిరించ డం వెనుక ఉన్న రాజకీయ శక్తులెవరు? చట్టం సామాన్యులకు ఒకలా, పాలకులకు ఒకలా ఉంటుందా?అని దుయ్యబట్టారు.కాంగ్రెస్ మౌనాన్ని వదిలి రాష్ట్రంలో మహిళా రక్షణ గురించి మాట్లాడే కాంగ్రెస్ నేతలు, ఈ ఘటనపై ఎందుకు స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులను కాపాడే ప్రయత్నం మానుకోవాలని సూచించారు." రాజకీయ పలుకుబడితో కేసును నీరుగార్చాలని చూస్తే సహించేది లేదని అన్నారు మైనర్ బాలికకు న్యాయం జరిగే వరకు బిఆర్ఎస్ పార్టీ పక్షాన అండగా ఉంటాం అని ఎమ్మెల్యే కోవాలక్ష్మీ అన్నారు.ఈ సమావేశంలో మున్సిపాల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్, వైస్ చైర్మన్ ఎండి అహ్మద్, బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు మర్సకోల సరస్వతి, పిఎసిఎస్ చైర్మన్ కర్నాతం సంజీవ్ సర్పంచ్ లు బుర్స పోచయ్య,జబరి రవీందర్, సాగర్ గౌడ్,కౌన్సిలర్లు సలాం బిన్ అహ్మద్, ఉప సర్పంచ్ మామిడి లక్ష్మి శ్రీధర్ రెడ్డి,టౌన్ ప్రెసిడెంట్ అహ్మద్,అశోక్,నిస్సార్, అన్వార్, సమద్,నారాయణ, వాజీద్,శ్రవణ్, జీవన్, సిహెచ్ రవి,ఖాసీం, ఇమ్రాన్,ఉమా, సుప్రజ, లలిత తదితరులు పాల్గొన్నారు.

## అదనపు డి ఆర్ డి ఏ గా రాం ప్రసాద్



**ఆదిలాబాద్ బ్యూరో, మే 12, (ప్రజా జ్యోతి)** మంగళవారం కలెక్టరేట్ క్యాం పు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షాను నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అదనపు డీఆర్‌డీఏ రాంప్ర సాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్‌కు మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీ ఓ రవీందర్ రాథోడ్ పాల్గొన్నారు.

## పాఠశాలను పరిశుభ్రం గా ఉంచుకోవడం మనందరి బాధ్యత

సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాష్



**మే 12,, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి (ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియో జకవర్గంలోని పెంచికల్పేట్ బొంబాయిగూడ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాలలో గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్ ఇస్తారి తో కలిసి సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాష్ పాఠశాలలో ఉన్న చెత్త, చేదరాన్ని చీపురు తో ఊడ్చి తొలగించారు ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాష్ వేసవి సెలవుల దృశ్య పాఠశాల ఆవరణలో ఉన్న చెత్త, చేదరాన్ని గమనించి వెంటనే గ్రామ పంచాయతీ వర్కర్ తో కలిసి తొలగిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ..పాఠశాల లను పరిశుభ్రంగా ఉంచు కోవడం మనందరి బాధ్యత అని అన్నారు. ఇకనుంచి వారానికి ఒకోసారి పాఠశాలలో చెత్త చేదరాన్ని తొలగించడం జరుగుతుంది అన్నారు.

## సహస్ర,రియాన్షిల కర్ణ వేదన కార్యక్రమంలో పాల్గొని చిన్నారుల ఆశీర్వదించిన ఆసిఫాబాద్ నియోజక వర్గ శాసన సభ్యురాలు కోవాలక్ష్మి



**మే 12 సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి (ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం వంకులం గ్రామానికి చెందిన సర్పంచ్ అజ్మీర మురళీధర్ సంధ్య దంపతుల కుమార్తెలు సహస్ర,రియాన్షిల చెవులు కొట్టుట (కర్ణ వేదన) కార్యక్రమంలోఆసిఫాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోవాలక్ష్మి బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు మర్సకోల సరస్వతి తో కలిసి పాల్గొని ఆ చిన్నారులను ఆశీర్వదించారు. వారిని అభినందించి శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోవాలక్ష్మి తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు మర్సకోల సరస్వతి,సింగిల్ విండో చైర్మన్ కర్నాతం సంజీవ్, సర్పంచ్‌లు సాగర్ గౌడ్, మాదాసు రవీందర్, ముంజం రూపేశ్వర్, వాడాయి పోశం, ఉప సర్పంచ్ వరలక్ష్మి, మండల మాజీ అధ్యక్షులు పోటు శ్రీధర్ రెడ్డి, గుజ్జుల సత్తన్న, బోర్కుటే తిరుపతి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.